ప్రజాశక్తి

ఆదివారం 24 మార్చి 2024 8 పేజీలు





గుంటూరు పల్నాడు

ముందస్తు తాయిలాలు!

వ్యూహరచనలో అభ్యర్థులు - అధికారుల నిఘా వైఫల్యంపై విమర్శలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి



పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో ఇటీవల పట్టుబడ్డ చీరలు

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ప్రారంభానికి ముందే ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు ప్రలోభాలకు తెర తీశారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో తాయిలాల పంపిణీలో అధికార పార్టీ అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. చీరలు, ప్యాంటు షర్టు, గృహోపకరణాలను విచ్చలవిడిగా పంపిణీ చేస్తున్నారు. ఇప్పటివరకు అత్యధికంగా సత్తెనపల్లిలో చీరలను అధికారులు భారీగా స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడటానికి ముందే పెదకూరపాడు, మాచర్ల, మంగళగిరి, గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో వైసిపి కార్యకర్తలకు, గ్రామ వార్డు వాలంటీర్లకు భారీగా ఎలక్ట్రానిక్ వస్తువులు, నగదు పంపిణీ చేశారనే ఆరోపణలు గుప్పుమన్నాయి.

వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొనవద్దని ఎన్నికల కమిషన్ స్పష్టంగా చెప్పినా వైసిపి అభ్యర్థులంతా వారితో ముఖాముఖి సమావేశాలు ఏర్పాటు చేసి ఓటర్లను ఎలా ఆకట్టుకోవాలో చెబుతూ వారికి ప్రత్యేకంగా ఖరీదైన సెల్ ఫోన్లతోపాటు ఇతర వస్తువులు అందజేశారు. కొంతమంది అభ్యర్థులు ఎన్నికల షెడ్యూల్ వెలువటానికి ముందే వాలంటీర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి వారినే ప్రచారకర్తలుగా పేర్కొంటూ అవసరమైన సామాగ్రిని కూడా అందించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో కొంతమంది కార్యకర్తలకు వాహనాలను సరఫరా చేశారు. ఓటర్లను ఆకర్షించేందుకు

ఒక్కో అభ్యర్థి ఒక్కో రీతిలో ఎత్తుగడలను అవలంబిస్తున్నారు. సత్తెనపల్లిలో వైసిపి తరపున చీరల పంపిణీకి ఏకంగా ముఖ్యమంత్రి జగన్ ఫోటోతోనే భారీగా ప్యాకింగ్‌లు తయారుచేసి పంపిణీకి సిద్ధం చేయగా ఎన్నికల అధికారులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడితే పంపిణీ కష్టమని

2లో

డిజిటల్ మీడియా వినియోగంలో జాగ్రత్త

వక్తల సూచన - వర్సిటీలో ముగిసిన రెండ్రోజుల వర్క్‌షాప్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో 'డిజిటల్ మీడియా అన్ ఫోల్డింగ్ ఆఫ్ న్యూ పొటెన్షియల్' అంశంపై రెండ్రోజులుగా జరుగుతున్న జాతీయ వర్క్‌షాపు శనివారం ముగిసింది. రెక్టార్ పి.వరప్రసాద్ మూర్తి మాట్లాడుతూ జర్నలిజంలో వస్తున్న నూతన పోకడలపై అవగాహన పెంచుకోవాలన్నారు. సోషల్ మీడియా, డిజిటల్ మీడియా వినియోగంలో విద్యార్థులు పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. హైదరాబాదు నుంచి వచ్చిన బెంజిమెన్ ఫిలిం ప్రొడక్షన్ క్రియేటివ్ హెడ్ బెంజమిన్ గైని మాట్లాడుతూ నేడు అడ్వర్టైజ్మెంట్ రంగంలో మెండుగా ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. ఆర్ట్, డైరెక్షన్, హ్యాండ్ మోడలింగ్ వంటి శాఖల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. సృజనాత్మకతపై దృష్టి సారించాలని, నూతన

2లో

కొనసాగుతున్న పదో తరగతి పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శనివారం నిర్వహించిన ఫిజికల్ సైన్స్ పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 28,190 మందికిగాను 27,400 మంది హాజరయ్యారు. 790 మంది గైర్హాజరయ్యారు. ప్రైవేటు విద్యార్థులు 1656 మందికిగాను 912 మంది హాజరు కాగా, 744 గైర్హాజరయ్యారు. గుంటూరు ప్రభుత్వ బాలురు హైస్కూల్, పెదకాకాని, చిన్నకాకాని, పెదవడ్లపూడి జెడ్పీ హైస్కూల్, మంగళగిరి డాన్ బాస్కో పరీక్షా కేంద్రాలను డిఇఒ పరిశీలించారు.



రంజాన్ వేళలు

ఇఫ్తార్ (ఆదివారం సాయంత్రం) : 6.24

సహరీ (సోమవారం ఉదయం) : 4.52



గుంటూరులో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు


కుల,మత తత్వాలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాటం

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

దేశంలో కుల, మతతత్వాలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమించాలని, వామపక్ష వాదులే భగత్‌సింగ్ వారసులని సిపిఎం గుంటూరు, పల్నాడు జిల్లాల కార్యదర్శులు పాశం రామారావు, గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. శనివారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ 93వ వర్ధంతి సందర్భంగా రెండు జిల్లాల్లోని పలుచోట్ల సిపిఎం, రైతు, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సభలు నిర్వహించారు. గుంటూరులోని సిపిఎం కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు ఎమ్‌డి అక్బర్ పూలమాల వేసి నివాళులర్పించారు. రామారావు మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించి, 23 ఏళ్ల వయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ఉరికంబం ఎక్కి ప్రాణాలర్పించారన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్, ధరలు పెరగడమేగాక, రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా, లౌకికతత్వానికి, సమాఖ్య స్ఫూర్తికి వ్యతిరేకంగా మతతత్వాతన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య విభజన రేఖను సృష్టిస్తోందని విమర్శించారు. సిఎఎ పేరుతో దేశంలోని ముస్లిమ్ మైనార్టీల

2లో

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో నాయకుల నివాళి





డాక్టర్ చదలవాడ అరవిందబాబును సత్కరిస్తున్న ఉపాధ్యాయిని కె.ప్రకాష్ రాణి

కోడ్ ఉల్లంఘించిన ఉపాధ్యాయిని

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయాలకు, రాజకీయ నాయకులకు దూరంగా ఉండాలని ఉన్నతాధికారులు నిత్యం హెచ్చరిస్తున్నా కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు నిబంధనలు మీరుతున్నారు. ముప్పాళ్ల మండలం గోళ్లపాడు మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించారు.ముప్పాళ్ల మండలం తురకపాలెంలో వైసిపి గృహ సారధిగా వ్యవహరిస్తున్న చెందిన ప్రకాష్‌రాణి తన భర్త బెల్లంకొండ ఫ్రాన్సిస్‌తో కలిసి టిడిపి తరుపున నరసరావుపేట అసెంబ్లీ టిక్కెట్ డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు కేటాయించిన నేపథ్యంలో ఆయన్ను శుక్రవారం కలిసి సత్కరించారు. దీనికి సంబంధించిన ఫొటోలు శనివారం వెలుగులోకి వచ్చాయి. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపునకు కృషి చేస్తామని, వైసిపి అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి 15 వేల ఓట్ల మెజారిటీతో ఓడిపోతాడని డాక్టర్ చదలవాడతో సదరు ఉపాధ్యాయిని మాట్లాడిన వీడియో వైరల్ అయ్యింది.

రాయపాటిని కలిసిన అరవిందబాబు

నరసరావుపేట టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు నరసరావుపేట మాజీ ఎంపీ రాయపాటి సాంబశివరావును గుంటూరులోని రాయపాటి నివాసంలో శనివారం కలిశారు. ఆయన వెంట వేల్పుల సింహాద్రి యాదవ్, సిజె ప్రతాప్, చంద్ర ఆంజనేయులు, కొర్రపాటి శ్రీనివాసరావు, చల్లా సుబ్బారావు ఉన్నారు.

ముందస్తు తాయిలాలు!

(మొదటి పేజీ తరువాయి)

భావించిన మరికొందరు అభ్యర్థులు వీటిని రహస్యంగా ముందుగానే ఆయా గ్రామాల్లో ముఖ్యమైన వారికి పంపిణీ చేసేశారు.

ఎన్నికల తాయిలాలు పంపిణీని నిలువరించేందుకు అధికారులు నిఘా ఏర్పాటు చేసినా ప్రత్యర్థి పార్టీల వారు ఫిర్యాదు చేస్తే తప్ప పట్టుకునే పరిస్థితి లేదనే విమర్శలు వస్తున్నాయి. ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు ఇంకా 20 రోజులు గడువు ఉండగా ఇప్పటి నుంచే అభ్యర్థులు పోల్ మేనేజ్మెంట్ పై దృష్టి సారించారు. ఓటర్లను ఏ విధంగా ఆకట్టుకోవాలని అంశంపై కులాల వారీగా, సామాజిక అంశాల పరంగా ప్రలోభాలకు వ్యూహరచన చేస్తున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో వైసిపి అభ్యర్థులు తమ ప్రచారాన్ని తాత్కాలికంగా నిలిపివేసి అంతర్గత సమావేశాలకు ప్రాధాన్యమిస్తున్నారు. అంతేకాకుండా వివిధ సర్వే బృందాల నుంచి నివేదికలు తెప్పించుకొని ఎక్కువ మంది ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆయా ప్రాంతాల్లో పలుకుబడి కలిగిన వ్యక్తులను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

వృథా అవుతున్న తాగునీరు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఒక వైపు వేసవి కాలం నేపథ్యంలో నీటి ఎద్దడి మరో వైపు పట్టణ శివారు కాలనీలకు తాగు నీరు సరఫరా లేక గొంతెండుతోంది. పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రాక్టర్ వచ్చినపుడు నీరు నిల్వ చేసుకుని జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు నీటి సరఫరా ఉన్న ప్రాంతాలలో ఇలా నీరు వృథాగా పోతుంది. ప్రకాష్ నగర్‌లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో సరఫరా అవుతున్న నీరు వాలు పని చేయక పోవడంతో కొన్ని నెలలుగా నీరు ఇలా వృథా అవుతోంది.



ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు పటిష్ట నియంత్రణ..

- **కలెక్టరేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ నుంచి పకడ్బందీగా పర్యవేక్షణ..**
- **రూ.17.94 లక్షలు నగదు, రూ.23.31 లక్షల మద్యం, రూ.52.65 లక్షలు ఇతర వస్తువులు సీజ్ : పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్**



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌లో ఎన్నికలకు సంబంధించిన కార్యకలాపాల పర్యవేక్షిస్తున్నారు. ఈ నెల 16వ తేదీన భారత ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూలు ప్రకటించిన వెంటనే జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశాలతో ఎన్నికలకు సంబంధించి జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ కార్యకలాపాలు నిర్వహణలోకి వచ్చాయి. జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్, ఎంసీఎంసి (ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా, సోషల్ మీడియా సెల్) 24/7 కాల్‌సెంటర్, కంప్లైంటింగ్ మానిటరింగ్ సెల్, రిపోర్ట్ మేనేజ్‌మెంట్, డిస్ట్రిక్ట్ గ్రీవిన్స్ – కంప్లైంట్స్ – రిఅడ్రెసల్ సెల్' విభాగం ద్వారా ఫిర్యాదుల స్వీకరణ, ఫీల్డ్ మానిటరింగ్ యూనిట్ – ఎంసిసి, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, పర్మిషన్ – ఎన్ఫోర్స్మెంట్ తదితర అంశాలకు సంబంధించిన డెస్కులను ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు సమాచారం సేవల కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేయబడిన కాల్ సెంటర్ నంబర్ : 08647-252999కు ఫోన్ చేసి మోడల్ కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదులు చేయడంతోపాటు ఎన్నికల సమాచారాన్ని పొందవచ్చు.

సమాచార ఫిర్యాదుల మాధ్యమాలు..

పోర్టల్: నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ (ఎన్.జి.ఎస్.పి)

యాప్ సీ–విజిల్ యాప్ ఓటర్ హెల్ప్ లైన్ నెంబర్ 1950 (టోల్ ఫ్రీ)

ఎన్నికల ప్రవర్తనా నియమావళి సెల్...

ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అందరూ తు.చ తప్పకుండా పాటిస్తున్నారా లేదా.. అనే అంశాలపై ప్రత్యేకించి ఎం.సి.సి. సెల్ పని చేస్తోంది. అనుమతి లేకుండా బ్యానర్లు కట్టడం, లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయడం, గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించడం చేయకూడదు. ఎన్నికల ప్రచారానికి వినియోగించే వాహనాలకు పర్మిషన్ , మసీదులు, చర్చిలు, దేవాలయాలు, విద్యా సంస్థల్లో ఎన్నికల ప్రచారం చేయడం, కుల, మత, ప్రాంతీయపరమైన విద్వేషాలు చేయడం, రెచ్చగొట్టేలా ప్రవర్తించడం వంటి ఎన్నికల కమిషన్ నియమాల ఉల్లంఘనలను రికార్డు చేసి జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొస్తారు.

డిస్ట్రిక్ట్ గ్రీవిన్స్ -కంప్లైంట్స్ – రిడ్రెసల్ సెల్..

జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన 'డిస్ట్రిక్ట్ గ్రీవిన్స్ – కంప్లైంట్స్ – రిడ్రెసల్ సెల్' విభాగంలో.. ఎన్.జి.ఆర్.ఎస్ / ఎన్.జి.ఎస్.పి, సీవిజిల్, కంప్లైంట్ రిసెప్షన్ యూనిట్ మరియు 1950 కాల్ సెంటర్ ద్వారా వచ్చే ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల ఫిర్యాదులను స్వీకరిస్తారు. ఫిర్యాదులకు సబంధించి వెంటనే పరిష్కార మార్గం, యాక్షన్ టేకెన్ రిపోర్టును కూడా ఫిర్యాదుదారులకు అందిస్తారు.

సువిధ పోర్టల్..

ఈ పోర్టల్ ద్వారా జిల్లాలోని అన్ని రకాల రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు, అభ్యర్థులు, నాయకులు.. నిర్వహించే ప్రచారాలు, ర్యాలీలు, ఊరేగింపులు, అనౌన్స్ మెంట్స్, మైక్ సెట్ సిస్టమ్, ఇతర ప్రచారాలు మరియు హెలిప్యాడ్ ల కోసం అనుమతులు పొందేందుకు సువిధ పోర్టల్ ద్వారా అందిన విజ్ఞప్తులను పరిశీలిస్తారు.

ఎలెక్షన్ ఎక్స్ పెండెచర్ మానిటరింగ్ సెల్..

ఈ సెల్ ద్వారా ఎవరైనా రాజకీయ పార్టీలకు సంబందించిన వ్యక్తులు ఎం.సి.ఎం.సి. ద్వారా జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి.. ప్రచారాలు, ర్యాలీలు, ఊరేగింపులు, అనౌన్స్ మెంట్స్, ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా ద్వారా పోస్టింగులు తదితర ఎన్నికల వెచ్చించిన వ్యయ, ఖర్చులపై పర్యవేక్షిస్తారు.

మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ..

మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం.సి.ఎం.సి.) సెల్ ద్వారా ప్రింట్ మీడియా, ఎలెక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో ప్రచురితం అయిన, టెలికాస్ట్ అయిన అడ్వర్స్ వార్తలను పర్యవేక్షించి ఎప్పటికప్పుడు నివేదికలు అందిస్తారు.

జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ నుంచి ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ కూడా నిరంతరం కొనసాగుతుంది. ఇందులో వెబ్ క్యాస్టింగ్, వీ.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ టీమ్ ల విధులను కూడా పర్యవేక్షించడం జరుగుతుంది. పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, నాయకులు ఉపయోగించే వాహనాల అనుమతికి సంబంధించిన రిపోర్టుల పరిశీలన, రూట్‌మ్యాప్ పర్యవేక్షిస్తారు. నియోజకవర్గాల వారీగా నోడల్ అధికారుల సమాచారం, జిల్లాలో ఎన్నికల సంబందిత కార్యక్రమాలపై సమాచార పౌర సంబంధాల శాఖ ఎన్నికల మీడియా సెంటర్ నుండి సమాచారాన్ని కూడా మీడియాకు అందిస్తారు.

కోడ్ ఉల్లంఘన ఫిర్యాదులపై తక్షణ చర్యలు...

ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన వారిపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రత్యేక దష్టి సారించారు. ఎన్నికల కమీషన్ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా, సజావుగా ఎన్నికలు జరిగేందుకు అన్ని స్థాయిల అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారు. మోడల్ కోడ్ కాండక్ట్ (ఎంసిసి) విషయంలో ఎన్ఫోర్స్మెంట్ టీములు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నాయి. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటు నుండి.. 23వ తేదీ వరకు కోడ్ ఉల్లంఘన సహితమైన పబ్లిక్, ప్రయివేటు వ్యక్తులకు సంబంధించి పోస్టర్లు, గోడ రాతలు, పార్టీ జెండాలు తొలగించడంతో పాటు విగ్రహాలకు ముసుగులు వేయించారు. పబ్లిక్ ప్రపార్టీకి సంబంధించి.. 1257 వాల్ రైటింగ్స్, 3666 పోస్టర్లు, 3263 బ్యానర్లు, 3039 ఇతరత్రా వాటితో కలిపి మొత్తం 11225 వాటిని ఫిర్యాదు అందిన గంటల వ్యవధిలోనే తొలగించారు. ప్రయివేటు ప్రాపర్టీకి సంబంధించి 498వాల్ రైటింగ్స్, 1057 పోస్టర్లు, 947 బ్యానర్లు, 1336 ఇతరత్రా వాటితో కలిపి మొత్తం 3838 వాటిని తొలగించారు. ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (23-03-2024) వరకు జిల్లా వ్యాప్తంగా రూ.17.9 లక్షలు నగదు, రూ.23.31 లక్షలు విలువైన మద్యం, ఇతర వస్తువులను రూ.52.65 లక్షలు సీజ్ చేశారు. ఎంసీసీ ఉల్లఘించిన పలువురిపై ఎఫ్.ఐ.ఆర్. కేసులు, షోకాజులు, అధికారుల సస్పెన్షన్ కూడా చేశారు.

డిజిటల్ మీడియా వినియోగంలో జాగ్రత్త

(మొదటి పేజీ తరువాయి)

ఆవిష్కరణలతో రాణించవచ్చని అన్నారు. కెఎల్ యూనివర్సిటీ నుంచి వచ్చిన రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ యానిమేషన్ రంగంలో డిజిటల్ టెక్నాలజీ ఎంతో వృద్ధి సాధించిందని, గేమింగ్, మల్టీమీడియా విభాగాలు విస్తృత అవకాశాలను కల్పిస్తున్నాయని చెప్పారు. డిజిటల్ టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలన్నారు. విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.మధుబాబు మాట్లాడుతూ డిజిటల్ మీడియాలో లీగల్ అంశాలను విద్యార్థులకు తెలియజేశారు. డీప్ ఫేక్, ఫొటో మార్ఫింగ్, ఐటి యాక్ట్, తప్పుడు అంశాన్ని ట్రోల్ చేయటం వంటి విషయాలను ఉదాహరణలతో వివరించారు. సోషల్ మీడియా, డిజిటల్ మీడియా వినియోగించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి వర్క్‌షాప్ డైరెక్టర్ డాక్టర్ జి.అనిత అధ్యక్షత వహించగా పరిశోధకులకు సర్టిఫికెట్లను రెక్టార్ ప్రదానం చేశారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

పట్ల వివక్ష చూపుతోందేని, కేంద్ర ప్రభుత్వం తన పరిధిలో వున్న రాజ్యాంగ సంస్థలకు వినియోగించుకుని ప్రతిపక్ష నాయకులు, ఉద్యమకారులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్రానికి సాగిలపడటం దుర్మార్గమన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపితో కలిసి ఎన్నికల్లో పోటీచేయడం సరికాదని, ప్రజలు వీరికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు, నాయకులు ఎల్.అరుణ, బి.శ్రీనివాసరావు, కె.నాగేశ్వరరావు, వై.కష్ణకాంత్, ఎం.కిరణ్, ఎస్.పద్మ, జి.వెంకట్రావు, వై.కృష్ణ, కె.సుధీర్, ఎస్.కె.ఖాశింషహీద్ పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కోటప్పకొండ రోడ్డులోని సిపిఎం కార్యాలయంలో సభకు సిఐటియు నాయకులు సయ్యద్ రబ్బాని అధ్యక్షత వహించగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు, బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలన్నారు. భగత్ సింగ్ కలలుగన్న భారతదేశం నిర్మాణం కావాలంటే కార్పొరేట్, పెట్టుబడిదారీ విధానానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సామ్రాజ్యవాదాన్ని ప్రోత్సహిస్తూ మతం పేరుతో ప్రజలను ఐక్యం కాకుండా రెచ్చగొడుతోందని, మరోవైపు దేశాన్ని దోపిడీదారుల చేతుల్లో పెడుతోందని మండిపడ్డారు. దేశ స్వావలంబన కోసం, ఫెడరల్ వ్యవస్థను కాపాడుకునేందుకు, విద్య, ఉపాధి అవకాశాల కోసం, రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో పల్నాడు బాలోత్సవాల కార్యదర్శి కె.కోటేశ్వరరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయనాయక్, మండల అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, పల్నాడు విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కన్వీనర్ షేక్ మస్తాన్‌వలి, పిడిఎం జిల్లా అధ్యక్షులు మస్తాన్‌వలి, శ్రామిక మహిళ జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ డి.శివకుమారి, నాయకులు షేక్ ఫాతిమా, విజయలక్ష్మి, జన విజ్ఞాన వేదిక నాయకులు సుభాష్ చంద్రబోస్, ఎఐటియుసి నాయకులు యు.రంగయ్య, కుల నిర్మూలన పోరాట సంఘం నాయకులు ఎన్.కృష్ణ, ప్రగతిశీల కార్మిక సమాఖ్య నాయకులు కె.ఏడుకొండలు, కౌలురైతు సంఘం నర్సరావుపేట మండల కార్యదర్శి కె.ఆంజనేయులు, అవాజ్ నాయకులు హుస్సేన్, సమైక్య ఆంధ్రప్రదేశ్ ముస్లిం మైనారిటీ జేఏసీ కన్వీనర్ జిలాని మాలిక్, కె.స్వరూప్, శాంతయ్య, ఖాసీం పాల్గొన్నారు.


చోరీ కేసుల్లో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చెడు వ్యసనాలకు బానిసలైన ఇద్దరు యువకులు కలిసి ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని మెడలో బంగారు ఆభరణాలు దొంగిలిస్తున్న యువకులను శనివారం 1వ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ చింతం కృష్ణారెడ్డి వివరాలు వెల్లడించారు. బాపట్ల జిల్లా బల్లికురవకు చెందిన నాగూర్ బాషా, పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం ధమ్మాలపాడు గ్రామానికి చెందిన ఆరే మురళి మోహన్ రెడ్డి లను అదుపులోకి తీసుకుని వారి వద్ద 28.6 సెవర్ల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. నాగూర్ బాషా 1వ మరియు 2వ పట్టణ పోలీస్ స్టేషన్లతో పాటు పలు ప్రాంతాలలో 15 కు పైగా కేసులలో నిందితుడని పేర్కొన్నారు. నాగూర్ బాషా దొంగతనం చేసిన బంగారు ఆభరణాలను విక్రయించేందుకు మురళీమోహన్ రెడ్డి సహకరించే వాడని ఈ నేపథ్యంలో శనివారం పల్నాడు రోడ్డులో సాధారణ తనిఖీలు చేస్తున్న సమయంలో అనుమానాస్పద స్థితిలో ఉన్న యువకులను విచారించగా పలు దొంగతనాలలో నిందితునిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న 1వ పట్టణ సిఐ సిహెచ్. కృష్ణారెడ్డి



పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు

గ్రామ పంచాయతీ కార్యాలయము- అన్నవరం

కొల్లిపర మండలం, గుంటూరుజిల్లా.

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. 07/2024 **తేది:- 23-03-2024**

గుంటూరుజిల్లా, కొల్లిపర మండలము, అన్నవరం గ్రామ పంచాయతీ లోని ఈ దిగువ తెల్పిన షెడ్యూలు దాఖలా సామాన్లు సరఫరా చేయుట కొరకు సీల్డు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది. 30-03-2024 ఉదయం 10-30 గంటలకు సీల్డు చేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు ఉదయం 11-30 గంటలకు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు దాఖల ధరావత్తులు చెల్లించి రశీదులను టెండర్లుకు జత చేయవలయును. ధరావత్తులు చెల్లించని టెండర్లు ఆమోదించబడవు. టెండర్లు తిరస్కరించుటకు లేక ఆమోదించుటకు కార్యదర్శి గారి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పని చేయు సమయములో సంప్రదించవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2024-2025 సం., నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు	200-00
2	2024-2025 సం.నకు చేతిపంపు మరియు PWS సామాన్లు సరఫరా చేయుటకు	200-00

గమనిక:- గ్రామ పంచాయతీ నిధులు సమృద్ధిగా ఉన్నప్పుడు CFMS ద్వారా మాత్రమే బిల్లులు చెల్లించబడును.

సం//- కె.శంకరయ్య,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, అన్నవరం

గ్రామ పంచాయతీ కార్యాలయము- బొమ్ముువానిపాలెం

కొల్లిపర మండలం, గుంటూరుజిల్లా.

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. 08/2024 **తేది:- 23-03-2024**

గుంటూరుజిల్లా, కొల్లిపర మండలము, బొమ్ముువానిపాలెం గ్రామ పంచాయతీ లోని ఈ దిగువ తెల్పిన షెడ్యూలు దాఖలా సామాన్లు సరఫరా చేయుట కొరకు సీల్డు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది. 30-03-2024 మధ్యాహ్నం 2-00 గంటలకు సీల్డు చేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రం 3-30 గంటలకు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు దాఖల ధరావత్తులు చెల్లించి రశీదులను టెండర్లుకు జత చేయవలయును. ధరావత్తులు చెల్లించని టెండర్లు ఆమోదించబడవు. టెండర్లు తిరస్కరించుటకు లేక ఆమోదించుటకు కార్యదర్శి గారి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పని చేయు సమయములో సంప్రదించవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2024-2025 సం., నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు	200-00
2	2024-2025 సం.నకు చేతిపంపు మరియు PWS సామాన్లు సరఫరా చేయుటకు	200-00

గమనిక:- గ్రామ పంచాయతీ నిధులు సమృద్ధిగా ఉన్నప్పుడు CFMS ద్వారా మాత్రమే బిల్లులు చెల్లించబడును.

సం//- కె.శంకరయ్య,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, బొమ్ముువానిపాలెం

గ్రామ పంచాయతీ కార్యాలయము- హనుమాన్‌పాలెం

కొల్లిపర మండలం, గుంటూరుజిల్లా.

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. 05/2024 **తేది:- 23-03-2024**

గుంటూరుజిల్లా, కొల్లిపర మండలము, హనుమాన్‌పాలెం గ్రామ పంచాయతీ లోని ఈ దిగువ తెల్పిన షెడ్యూలు దాఖలా సామాన్లు సరఫరా చేయుట కొరకు సీల్డు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది. 29-03-2024 ఉదయం 10-30 గంటలకు సీల్డు చేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు ఉదయం 11-30 గంటలకు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు దాఖల ధరావత్తులు చెల్లించి రశీదులను టెండర్లుకు జత చేయవలయును. ధరావత్తులు చెల్లించని టెండర్లు ఆమోదించబడవు. టెండర్లు తిరస్కరించుటకు లేక ఆమోదించుటకు కార్యదర్శి గారి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పని చేయు సమయములో సంప్రదించవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2024-2025 సం., నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు	200-00
2	2024-2025 సం.నకు చేతిపంపు మరియు PWS సామాన్లు సరఫరా చేయుటకు	200-00

గమనిక:- గ్రామ పంచాయతీ నిధులు సమృద్ధిగా ఉన్నప్పుడు CFMS ద్వారా మాత్రమే బిల్లులు చెల్లించబడును.

సం//- కె.శంకరయ్య,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, హనుమాన్‌పాలెం

ప్రాచీన ధర్మశాస్త్రాలను అధ్యయనం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

న్యాయ శాస్త్ర విద్యార్థులు ప్రాచీన శాస్త్ర గ్రంథాలను అధ్యయనం చేయడం వలన విజ్ఞానం చేకూరుతుందని దామోదర సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య డి.సూర్యప్రకాశరావు అన్నారు. శనివారం స్థానిక జాగర్లమూడి చంద్రమౌళి న్యాయ కళాశాల 33వ వార్షికోత్సవానికి ఆచార్య సూర్యప్రకాశరావు హాజరై ప్రసంగించారు. నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ పాలకమండలి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంపొందించడానికి ప్రత్యేకంగా జాతీయ స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కళాశాల కార్యదర్శి వేమన కుప్పుస్వామి మాట్లాడుతూ ఈ ఏడాది నుంచి ఐదేళ్ల బిబిఏఎల్ఎల్‌బి కోర్సును ప్రారంభించామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు చిట్టినేని సుధాకర్‌బాబు వార్షిక నివేదికను వివరించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆచార్య సూర్యప్రకాశరావు చేతుల బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సూర్యప్రకాశరావు సతీమణి డాక్టర్ డీకే సుజాత, ఉపాధ్యక్షుడు జాగర్లమూడి మురళీమోహన్, కార్యవర్గ సభ్యులు కొర్రపాటి రామారావు, డాక్టర్ పి.గోపీచంద్, రాయపాటి వెంకట కోటేశ్వరప్రసాద్, గద్దె మంగయ్య, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేసిన బెంజిమెన్

ప్రజాశక్తి తెనాలి :అట్టడుగు వర్గాలలో విద్యావ్యాప్తికి కృషి చేసిన మహనీయడు పొన్నెకంటి బెంజిమెన్ అని వక్తలు కొనియాడారు. రూరల్ గ్రామం కొలకలూరులో కరుణానిలయం విద్యాసంస్థల వ్యవస్థాపకులు పొన్నెకంటి బెంజిమెన్ 36వ వర్ధంతిని విద్యాసంస్థల ఆవరణలో శనివారం నిర్వహించారు. తొలుత బెంజిమెన్ సమాధి వద్ద ఆయన కుటుంబ సభ్యులు, విద్యాసంస్థలలో పనిచేసిన ఉద్యోగ బృందం నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో పలువురు వక్తలు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు అందుబాటులో లేని తరుణంలో, స్వాతంత్ర్యానికి పూర్వమే విద్యా సంస్థలను ఏర్పాటు చేసి ఎంతోమందిని విద్యావంతులుగా తీర్చిదిద్దారన్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలతో పాటు జూనియర్ కళాశాలను కూడా ఏర్పాటు చేశారన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు.

ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి

గుంటూరు జిల్లా, మండల కేంద్రం ఫిరంగిపురం గ్రామానికి చెందిన ఆరే శైలజ (36 సం॥) D/o శ్రీనివాసరెడ్డి అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా కాకినాడ జె.ఎన్.టి.యు కళాశాల ఎంసిఏ విద్య పూర్తి చేసి పొందిన (Regd.No 08471F 0038) సర్టిఫికెట్ ది. 20-03-2024 న నేను పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, జొన్నలగడ్డ గ్రామ పరిధిలో గల ఇంజినీరింగ్ కళాశాలకు బస్సులో వెళుతుండగా ఎక్కడో పడిపోయినవి. ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్ లో తెలియజేయగలరని మిక్కిలి వేడుకుంటున్నాను.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, తెనాలి

ఇ.ఏ. నెం. 98/2019 ఇన్ ఇ.పి.నెం. 78/2018 ఇన్ ఓ.యస్.నెం. 276/2015

బిట్వీన్ :
అవుతు బ్రహ్మారెడ్డి .....వాది/ డి.హెచ్.ఆర్.
ఎదిరిలు
శిరిపురపు రమేష్ అలియాస్ రమేష్‌బాబు
.... ప్రతివాది/జె.డి.ఆర్.

నోటీసు

ఈ నెంబరున వాది / డి.హెచ్.ఆర్. శ్రీ కోర్టు వారు దయచేయించిన డిక్రీ ప్రకారముగా పై కోర్టులో ఈ నోటీసు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని శ్రీ కోర్టు వారి ద్వారా విక్రయ దస్తావేజు పొంది, సదరు విక్రయ దస్తావేజు తాలూకు స్థిరాస్తిని స్వాధీనము కొరకు పై కోర్టులో ఇ.ఏ. నెం. 98/2019 దాఖలు చేసుకొని, మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు కావాలని తీసుకొనకుండగా, కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపించడమైనది. కావున మీరు ది. 30-3-2024వ తేదీన శ్రీ కోర్టు వారి దివ్యసముఖమున స్వయముగా కానీ, మీ ప్లీడరుగారి ద్వారా కానీ హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు ఎక్సుర్టీగా తీర్మానించబడును.

షెడ్యూలు

గుంటూరు జిల్లా, రిజిస్ట్రారు, తెనాలి సబ్ రిజిస్ట్రేషను, కరెవరం గ్రామం, డి.నెం. 35/7 సుమారు విస్తీర్ణము య.0-46 సెంట్లు, డి.నెం. 36 సుమారు విస్తీర్ణము య.0-64 సెంట్లు, డి.నెం. 37/1 సుమారు విస్తీర్ణము య.0-57 సెంట్లు మొత్తము కలిపి షుమారు య.1-67 సెంట్లు లేదా విస్తీర్ణము 193.33 చదరపు గజములు (ప్లాట్ నెం.24) హద్దులు :-
తూర్పు : పడమర కాలవకట్ట - 30 అ॥
దక్షిణం : ప్లాటు నెం. 23 - 58 అ॥
పడమర : 25 అడుగుల రోడ్డు - 30 అ॥
ఉత్తరం : ప్లాటు నెం. 25 - 58 అ॥
పై హద్దుల మధ్య సుమారు 193.33 చ॥గ॥ ల ఖాళీ స్థలమున్నూ, లేదా దానికి సరియగు 161-64 చ॥ మీటర్లు గల ఖాళీ ఇంటి నివేశన స్థలము.
వాయిదా : 30-3-2024

ఇట్లు,
వేమూరి రాజశేఖర్,
అడ్వకేట్, తెనాలి
సెల్ నెం. 82477 09168



నెహ్రూనికేతన్‌లో మాక్ పార్లమెంట్ నిర్వహణ

ప్రజాశక్తి - తెనాలి :స్థానిక బోస్ రోడ్డులోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం నమూనా పార్లమెంట్ సమావేశాలు నిర్వహించారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి పర్యవేక్షణలో విద్యార్థులు పార్లమెంట్ సభ్యులుగా హాజరయ్యారు. సభకు స్పీకర్‌గా దాసరి శర్మిష్టా, ప్రధానిగా సి హెచ్ ఎస్ వి పునీత్, స్పీకర్ అంతరంగిక కార్యదర్శులు గా మాన్విత లక్ష్మి, హరిణి, దీప్తి, వివిధ శాఖల మంత్రులుగా నిఖిత, కుశల్, సుమయ్య సాదిక్, లిహిత దేవి వ్యవహరించారు. స్పీకర్ సభ నిర్వహించడం, వివిధ శాఖల మంత్రులు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం వంటి కృత్యాలు విద్యార్థులు సమర్థవంతంగా నిర్వహించారు. సభా నిర్వహణకు అంత రాయం కలిగించిన వారిని మార్షల్ బయటికి పంపించడం కూడా ప్రదర్శించారు. ఈ సందర్భంగా మురళీకాంత్ దాసరి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు, ఎంపీ లుగా ఎన్నికైన వారి విధులు, పార్లమెంట్లో అభివృద్ధిపై జరిగే చర్చ, చట్టాలు చేయ డం వంటివి విద్యార్థులకు తెలియజెప్పేందుకు కార్యక్రమం నిర్వహించామన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి-తాడేపల్లి :తాడేపల్లి సుందరయ్యనగర్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, తాడేపల్లి వైద్యాధికారి వి.శ్రీధర్, సిబ్బంది కల్పన ఆధ్వర్యంలో శనివారం పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, విద్యార్థులను పరీక్షించారు. ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. వేసవిలో పాటించాల్సిన సంరక్షణ పద్ధతుల గురించి వివరించారు.

కరకట్ట ప్రాంతంలో లోకేష్ పర్యటన

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరిలో తనను ఓడించేందుకు వైఎస్ జగన్ ఇప్పటికే రూ.300 కోట్లు మంగళగిరిలో రెడీ చేశారని మంగళగిరి టిడిపి అభ్యర్థి నారా లోకేష్ ఆరోపించారు. శనివారం తాడేపల్లి పట్టణంలోని ఎన్‌టిఆర్ కరకట్ట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండి ఏరులై పారుతున్న డబ్బును అరికట్టాలని కోరారు. టిడిపి ప్రభుత్వం వస్తే పింఛన్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వైసిపి పేటిఎం బ్యాచ్ చేస్తున్న ఈ ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. తాను గత ఎన్నికల్లో ఓడినా 29 సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. తనను గెలిపిస్తే మంగళగిరిని మరింత అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, మాజీ కౌన్సిలర్లు చిన్నపోతుల చిన్నా, ఇ.పెంచలయ్య, భాస్కర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.మహాలక్ష్మి, టి.గోపి, డి.దాసు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ బలగాల కవాతు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : మంగళగిరి -తాడేపల్లి కార్పోరేషన్ పరిధి పెదవడ్లపూడి, ఆత్మకూరు, కష్ణాయ పాలెం లో శనివారం సాయుధ బలగాల సిబ్బంది కవాతు నిర్వహించారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా పోలీస్ బలగాలతో అవగాహన కోసం ఈ కవాతు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రూరల్ సీఐ వెంకట్రావు తెలిపారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ క్రాంతి కిరణ్, ఏఎస్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కెఎల్‌యూలో ముగిసిన టెక్నికల్ ఉత్సవాలు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఆయా విభాగాల్లో టెక్నికల్ ఉత్సవాలను ఘనంగా ముగిశాయి. అందులో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్‌ను స్పార్క్-2024 అనే పేరుతో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రైల్వేస్ విజయవాడ ఎలెక్ట్రికల్ విభాగానికి చెందిన ఇంజనీర్ రవి తేజ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కే ఎల్ యూ పూర్వ విద్యార్థి, ఏపీ సెక్రటేరియేట్ ఎఎస్ఒ సమీర్ ఖాన్ గౌరవ అతిథిగా హాజరయి విద్యార్దులనుద్దేశించి ప్రసంగించారు. కెఎల్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.కె. రామకృష్ణ రావు , రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎ. పాండియన్, స్పార్క్ 2024 ఫ్యాకల్టీ కన్వీనర్ డాక్టర్ పి .శ్రీనివాస వర్మలు ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో భాగంగా అనేక సాంకేతిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బయో టెక్నాలజీ, సివిల్ విభాగం, ఈసిఈ తదితర విభాగాల అద్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్దులను అలరించాయి. చిన్నారులు చేసిన సాంప్రదాయ కూచిపూడి, భరత నాట్యం విద్యార్దులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చివరగా విద్యార్థులు జీవితంలో రాణించేందుకు ఉపయోగపడే ఈ తరహా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకుగానూ వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రొఫెసర్ వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎ. పాండియన్ తదితరులు పాల్గొన్నారు.



టిడిపి నాయకులతో మాట్లాడుతున్న కె.శ్రీధర్

వైసిపి మళ్లీ అధికారంలోకి వస్తే మనమే బాధ్యులమవుతాం : శ్రీధర్

ప్రజాశక్తి - బెల్లంకొండ

రావణ కాష్టంలా ఉన్న రాష్ట్రంలో టిడిపి గెలుపు ఎంతో అవసరమని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కె.శ్రీధర్ అన్నారు. టిడిపి గెలుపే తన అభిమతమని చెప్పారు. గుంటూరులోని తన నివాసంలో టిడిపి నాయకులతో ఆయన శనివారం సమావేశమయ్యారు. తనపై కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబు నిర్ణయాన్ని తాను శిరసావ హిస్తానని గతంలోనే చెప్పానని అన్నారు. గత ఐదేళ్లలో పడిన కష్ట, నష్టాలను గుర్తు తెచ్చుకుని టిడిపి గెలుపు కోసం కసిగా పనిచేయాలన్నారు. ఈ సమయంలో ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా మరోసారి తప్పు జరిగి వైసిపి అధికారంలోకి వస్తే దానికి మనమే బాధ్యులమవుతామన్నారు.

బిజెపికి ఓటమి భయం : కాంగ్రెస్

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఈసారి కేంద్రంలో 400 సీట్లు సాధిస్తామని ఢాంబికాలు పలుకుతున్న బిజెపి మరోవైపు ఓటమి భయం పట్టుకుని కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను నిలుపుదల చేయించిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.రాధాకృష్ణ విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత జోడో న్యాయ యాత్రకు వస్తున్న ఆదరణతో బిజెపిలో ఓటమి భయం మొదలైందన్నారు. ఇరత పార్టీల సిఎం అరెస్టులూ సార్వత్రిక ఎన్నికల కోణంలో జరిగినవేనని విమర్శించారు. బిజెపి పదేళ్ల పాలనతో ప్రజలకు ఉపయోగం లేకపోగా దేశం ఎంతో నష్టపోయిందన్నారు. ఈ చర్యలను రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన ప్రశ్నించే స్థితిలో లేవని, బిజెపికి అవి తోకపార్టీలు అయ్యాయని అన్నారు. సార్వత్రిక ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరగాలని, కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలపై నిబంధనలు ఎత్తేయాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని, ఆ పార్టీకి సహకరిస్తున్న పార్టీల ను ఓడించాలని ప్రజల్ని కోరారు. కాంగ్రెస్ గెలిస్తే తెల్ల రేషన్ కార్డులున్న మహిళలకు ప్రతినెలా రూ.5 వేలను బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందని, సంక్షేమ పథకాలు అమలు చేసి దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతుందని అన్నారు.



జర్నలిస్టులకు ప్రత్యేక చట్టం తేవాలి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

జర్నలిస్టుల కోరికల దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి పత్తిపాటి పుల్లరావును ఆయన నివాసంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు శనివారం కలిసి సమస్యలపై విన్నవించారు. యూనియన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ భక్తవత్సలరావు మాట్లాడుతూ మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులు, మీడియా సంస్థల భద్రతకు జాతీయ స్థాయిలో ఒక చట్టం తీసుకురావాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులకు వేతన సవరణ కోసం వెజ్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యూనియన్ చిలకలూరిపేట అధ్యక్షులు ఎ.శేషగి రిరావు, కార్యదర్శి అబ్దుల్ సత్తార్, నార్ని బాబ్జీరావ్, యు.బా లు, కుప్పం కల్యాణ్, చుక్కా విజయ్, శ్రీనివారావు ఉన్నారు.



యడ్లపాడులో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు



సత్తెనపల్లిలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

బిజెపి విధానాలపై భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలు

రైతు, కార్మిక సంఘాల నాయకుల ఉద్బోధన - పలుచోట్ల ఘనంగా నివాళులు



వినుకొండ

ప్రజాశక్తి - యడ్లపాడు

విప్లవ కిషోరాల స్ఫూర్తితో రైతు, కార్మిక, ప్రజా సమస్యలపై ఐక్య పోరాటాలు చేయాలని రైతు, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సభలు నిర్వహించారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా మండల కేంద్రమైన యడ్లపాడులోని పిఆర్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సభలో కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన ఉద్యమంలో అనేక మంది రైతులు అసువులు బాసారని, అయినా వెనకంజ వేయకుండా పోరాటం కొనసాగిందని, ఆ పోరాటానికి దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ పలు హామీలను ఇచ్చారని అన్నారు. అయితే ఆ హామీలను విస్మరించడంతోపాటు నల్ల చట్టాలను పరోక్షంగా అమలు చేయబూనుకున్నారని, వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రధాని ఇచ్చిన హామీల అమలు కోసం రైతులు మరోసారి పోరాడుతున్నారని, వారిపైనా బిజెపి ప్రభుత్వాలు దారుణ నిర్బంధానికి తెగబడ్డాయని దుయ్యబట్టారు. వ్యవసాయాన్ని రక్షించుకోవడానికి, రైతును కాపాడుకోవడానికి, నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోసం కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇందుకు చిన్న వయస్సులోనే దేశం కోసం ప్రాణాలను త్రుణప్రాయంగా త్యాగం చేసిన భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. సభలో నాయకులు టి.కోటేశ్వరరావు, జె.శంకరరావు, ఎన్.కాళిదాసు, జి.హరిబాబు, కె.రోశయ్య, పరిమళ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పిడుగురాళ్ల : స్థానిక కన్నెగంటి హనుమంతు భవనంలో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాస రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో వీరోచితంగా పోరాడి ఉరికంభమెక్కిన భగత్‌సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో ఏ పాత్రలేని బిజెపి నేడు దేశ చరిత్రను వక్రీకరిస్తోందని, గాంధీని చంపిన గాడ్సే లాంటి వారిని దేశభక్తులుగా చిత్రీకరిస్తోందని విమర్శించారు. ప్రజల కోసం పోరాడుతున్న వారిపై దేశద్రోహులనే ముద్రవేసి అక్రమ అరెస్టులకు పూనుకుంటోందన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల్లో చీలికలు తెస్తోందని, రాజ్యాంగాన్ని నాశనం చేస్తోందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రజాతంత్ర శక్తులన్నీ కలిసి బిజెపి ప్రమాదకర విధానాలను తిప్పికొట్టాలన్నారు. బి.వెంకటేశ్వర్లు, కె.సీతారామయ్య, ఎన్.వెంకటేశ్వర్లు, జె.రమణ, లక్ష్మి, డి.శ్రీకాంత్, సరళ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి : రైతు ఉద్యమాలను నిర్దాక్షిణ్యంగా



చిలకలూరిపేట

అణిచివేస్తున్న మోడీ నిరంకుశ విధానాలను స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్ స్ఫూర్తితో తిప్పి కొట్టాలని, రాబోయే ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని రైతు సంఘం నాయకులు గద్దె చలమయ్య పిలుపునిచ్చారు. స్థానిక పుతుంబాక భవన్లో జరిగిన భగత్ సింగ్ వర్ధంతి సభలో చలమయ్య మాట్లాడుతూ భగత్ సింగ్ స్వాతంత్ర పోరాటంలో యువతను మరింత ఉత్తేజపరిచి జాతీయ ఉద్యమంలో భాగస్వాములను చేశారని అన్నారు. జైలు జీవితాన్ని గడిపిన భగత్‌సింగ్ చివరకు కమ్యూనిస్టుగా మారి యువతకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య మాట్లాడుతూ మతం, మతతత్వము ఎంత ప్రమాదమో నాడు భగత్‌సింగ్ చెప్పారని అన్నారు. అటువంటి ప్రమాదం నేడు మన దేశానికి ముంచుకొచ్చిందని, మతతత్వాన్ని యువత తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎస్ఎఫ్ఐ నాయకులు అమూల్య, డివైఎఫ్ఐ నాయకులు జె.రాజ్‌కుమార్ మాట్లాడుతూ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానం తెచ్చి పాఠ్య పుస్తకాలలో భగత్‌సింగ్ పాఠ్యాంశాలను తొలగించి సావార్కర్ పాఠ్యాంశాలను చేర్చడం దుర్మార్గమన్నారు. విద్యను కాషాయకరణం చేస్తున్నారని విమర్శించారు. ఈ వినాసికార విధానాలను యువత ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సభలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.హరిపోతురాజు, మండల కార్యదర్శి పి.మహేష్, చేనేత కార్మిక సంఘం నాయకులు కె.శివదుర్గారావు, రైతు సంఘం నాయకులు జి.బాలకృష్ణ, ఐద్వా జిల్లా కార్యదర్శి జి.రజిని, పట్టణ నాయకులు డి.విమల, సుధా ఎం.జగన్నాథరావు, షేక్ సాయిబా,షేక్ సైదులు, ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ : పట్టణంలోని పుతుంబాక భవన్‌లో విశ్రాంత ఉపాధ్యాయులు రాజేంద్ర అధ్యక్షతన సభ నిర్వహించారు. తొలుత భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా నాయకులు కె.హనుమంతరెడ్డి మాట్లాడారు. మార్క్సిజమే సమస్యలకు పరిష్కారం చూపుతుందనే విషయాన్ని భగత్‌సింగ్ తన డైరీలో రాసుకున్నారని గుర్తు చేశారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ వ్యవస్థకు, భూస్వామ్య సమాజానికి, మతోన్మాదం వ్యతిరేకంగా పోరాడి అసువులుబాసిన అమరవీరులని కొనియాడారు. ఆర్.మునివెంకటేశ్వర్లు, వెంకటప్పయ్య, నాసర్ బి పాల్గొన్నారు. సిపిఐ కార్యాలయంలో తెల్లవారుజామున కాగడాలతో ప్రదర్శన చేశారు. మండల కార్యదర్శి బి.సాగర్‌బాబు మాట్లాడారు. పి.వెంకటేశ్వర్లు, ఎస్.దావీదు, ఆర్.వందనం, షేక్ మస్తాన్, ఎన్.శీను, టి.నరసింహారావు, కె.మల్లికార్జునరావు, సాంబయ్య, షేక్ యునిస్ పాల్గొన్నారు.



పిడుగురాళ్ల

ప్రజాశక్తి - అమరావతి : స్థానిక సిపిఎం కార్యాలయంలో సభ నిర్వహించగా చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవ యోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు అని కొనియాడారు. ఎన్నో పోరాటాల ద్వారా స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నా నేటికీ నిరుద్యోగం, పేదరికం, అవినీతి దేశాన్ని ఆవరించాయని చెప్పారు. అధికారాన్ని కాపాడుకోవడానికి బిజెపి మతోన్మాదాన్ని రేపుతూ ప్రజల్లో ఘర్షణ సృష్టిస్తోందని, ఆ పార్టీని, ప్రధాని మోడీని గద్దె దించాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ డి మోదిన్‌వలి, నవీన్, ఎస్‌కె రఫీ, ఎం.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు

ప్రజాశక్తి - చిలకలూరిపేట : దేశ ప్రజల స్వేచ్ఛ, సాంతంత్ర్యాల కోసం బ్రిటిష్ వారిని గడగడ లాడించి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఇచ్చిన భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగించాలని సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక పండరిపురంలోని సిఐటియు కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. పి.భారతి, టి.ప్రతాప్‌రెడ్డి, ఎస్.లూథర్, సాత్విక్, కె.రోశయ్య, ఫిరోజ్, ఉషారాణి, షేక్ రిహాన, కె.ప్రకాష్, ఎస్.బాబు, బి.కోటా నాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల : సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయస్సులోనే ప్రాణాలను తృణ ప్రాయంగా త్యాగం చేసిన భగత్‌సింగ్ నాటికి, నేటికి ఆదర్శనీయులని సిఐటియు నాయకులు బండ్ల మహేష్ అన్నారు. సిఐటియు కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సురేష్, వెంకటరత్నం, నాగమణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : తాళ్లపల్లిలో భగత్‌సింగ్ వర్ధంతి సభ నిర్వహించారు. సిఐటియు మాచర్ల మండల అధ్యక్షుడు జకరయ్య మాట్లాడుతూ 23 ఏళ్లకే దేశం కోసం, సమాజం కోసం ఉరి కంభం ఎక్కిన వ్యక్తి భగత్‌సింగ్ గొప్ప యోధుడని, బ్రిటిష్ వాళ్ళని మన దేశం నుండి తరిమికొట్టేందుకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. నేటి పాలకులు దేశాన్ని కార్పొరేట్ శక్తులకు ధారాధత్వం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పవర్ గ్రిడ్ కార్మికులు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల : దేశ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని గడగడలాడించిన భగత్‌సింగ్ 93వ వర్ధంతి సభను మండలంలోని మాదలలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడుతూ భగత్‌సింగ్ ఆశయాలు స్ఫూర్తిదాయకమని, వాటిని కొనసాగించాలని అన్నారు. జి.జాలయ్య, ఎం.వెంకటరెడ్డి, కె.సాంబశివరావు, పి.సైదాఖాన్, కె.నాగేశ్వరరావు, టి.బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, సిహెచ్.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.



మాచర్ల



ముప్పాళ్ల మండలం మాదల



అమరావతి

ప్రజాశక్తి
గుంటూరు 5
ఆదివారం 24 మార్చి 2024




గుంటూరులో భగత్ సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు,



ఫిరంగిపురంలో నివాళులర్పిస్తున్న వై.నేతాజీ తదితరులు

భగత్‌సింగ్ జీవితం స్ఫూర్తిదాయకం

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు - సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళులు

ప్రజాశక్తి-గుంటూరు: జాతీయోద్యమంలో పాల్గొని 23 ఏళ్లకే దేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్‌సింగ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక కొత్తపేటలోని భగత్‌సింగ్ విగ్రహానికి ఎమ్మెల్సీ లక్ష్మణరావు, అవగాహన సభ్యులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ దేశాన్ని, రాజ్యాంగాన్ని మతోన్మాద శక్తుల దాడుల నుండి రక్షించుకొని ఆధునిక భారత దేశాన్ని నిర్మించుకోవటానికి కలిసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు. న్యాయవాది నడింపల్లి గురుదత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, అవగాహన సభ్యులు ఇ.చంద్రయ్య, హరి, ఇందుశేఖర్, మురళీకృష్ణ, కొండా శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు :భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక కొత్తపేటలోని భగత్‌సింగ్ విగ్రహానికి రైతు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఢిల్లీలో రెండో దఫా రైతు పోరాటం జరుగుతున్న నేపథ్యంలో దేశ వ్యాప్త పిలుపులో భాగంగా భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు చేపడుతుందన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వ విధానాలపై పోరాడాలన్నారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి పి.శివాజీ, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్, ఎపి రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి యు.నాగేశ్వరరావు, జాతీయ రైతు కూలీ సంఘం నాయకులు వేల్పూరి నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈ.అప్పారావు, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు: స్థానిక 41వ వార్డు, పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో స్థానిక సిపియం శాఖ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతి సభ నిర్వహించారు. సిఐటియు నాయకులు మస్తాన్‌వలి భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రజానాట్యమండలి నాయకులు గోనె లూథర్‌పాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ సభ్యులు కె.ఆంజనేయులు, ఎస్.పద్మనాభుడు, నాయుడు పద్మ, అచ్యుత కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం : బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలనకు వ్యతిరేకంగా పోరాడి దేశ విముక్తి కోసం అతి చిన్న వయసులోనే ఉరికంబమెక్కిన రాజగురు, సుఖదేవ్, భగత్ సింగ్ లు భరతమాత ముద్దుబిడ్డలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ తెలిపారు. శనివారం ఫిరంటిపురంలో నాయకులు మస్తాన్‌వలి అధ్యక్షతన భగత్‌సింగ్, సుఖదేశ్,రాజగురు వర్ధంతి సభను నిర్వహించారు. సభకు ముందుగా వై నేతాజీ వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల నాయకులు సిహెచ్ రామారావ్, శ్రావణ్, బి . అబ్రహం. బాలస్వామి, ఏసు, వెంకటేశ్వరమ్మ, సునీత ఏసమ్మ తదితరులు పాల్గొన్నారు. పొనుగుపాడులో రైతు సంఘం నాయకులు కోటేశ్వరరావు, జి వెంకటేశ్వ రరావు తదితరులు భగత్‌సింగ్ చిత్రపటాలకు నివాళులర్పించారు.

ప్రజాశక్తి - తాడికొండ: తాడికొండ బస్టాండ్ వద్ద భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ చిత్రపటాలకు రైతు సంఘం నాయకులు కె పూర్ణచంద్రరావు, చింతల భాస్కరరావు తదితరులు నివాళులర్పించారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : నిడమర్రు ప్రజా సంఘాల కార్యాలయం వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి రైతు సంఘం నాయకులు గైరుబోయిన నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కట్టెపోగు ప్రకాశరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం. భాగ్యారాజు ప్రసంగించారు. **ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ :** ఆత్మకూరు గ్రామంలో శ్రీ నిమ్మగడ్డ రామ్మోహన రావు విజ్ఞాన కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వ్యకాస జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, నాయకులు వుద్దంటి దుర్గారావు, గడ్డం అజయ్ కుమార్, మునగాల శీను, గౌరబత్తుల లక్ష్మి, కొడూరు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని: పెదకాకాని సిఐటియు ఆఫీసులో భగత్‌సింగ్, రాజగురు, సుఖదేశ్ చిత్రపటాలకు ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ, సిఐటియు నాయకులు కే సత్యన్నారాయణ, జి రాజా రమేష్ బి బాబురావు బి సాంబయ్య ఎం వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి: భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తితో నేటి యువకులు భారత రాజ్యాంగాన్ని, లౌకిక తత్వాన్ని కాపాడుకోవడానికి పోరాటం చేయాలని సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు అన్నారు. శనివారం మంగళగిరి ప్రజాసంఘాల కార్యాలయంలో అమర జీవులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వర్ధంతి సందర్భంగా సిఐటియు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చంగయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, డివైఎఫ్ఐ నాయకులు ఎస్ గణేష్‌తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి దుగ్గిరాల : దుగ్గిరాలలోని రైలు పేటలో భగత్ సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సిపిఎం నాయకులు, రిక్షా కార్మికులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జే బాలరాజు, బి అమ్మిరెడ్డి, సిహెచ్ పోతురాజు, ఎస్.కె మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి పెదనంది పాడు రూరల్ : పెదనందిపాడు తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం లో సిపిఎం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి సభ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, చుక్కా యానాదులు తదితరులు ప్రసంగించారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : భగత్‌సింగ్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, ఎం.సూర్యారావు తెలిపారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ చిత్రపటాలకు శనివారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతే స్వాతంత్ర్య పోరాటంలో దేశం కోసం పిన్న వయసులోనే ఉరితాడును ముద్దాడిన గొప్ప దేశభక్తులని కొనియాడారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు, వేముల దుర్గారావు, ఎస్.ముత్యాలరావు, కె.మేరి, డివి భాస్కరరెడ్డి, వై.బర్నబస్, బి.దశరథరామిరెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, ఫిరోజ్, శ్రీనివాసరావు, దేవకుమాం తదితరులు పాల్గొన్నారు. ఉండవల్లిలోని సిపిఎం కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు వల్లభాపురం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఈమని రామారావు, పి.రాఘవులు, సైకం వెంకటనారాయణ, వి.పార్థసారథి, పి.గాంధీ, టి.బక్కిరెడ్డి, టి.శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి తెనాలి : స్థానిక గాంధీ నగర్ లోని ఫ్రెండ్స్ అసోసియేషన్ కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతి సభను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కాకతీయ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ డిఎల్ కాంతారావు భగత్ సింగ్ చిత్ర పటానికి నివాళులర్పించి అనంతరం ప్రసంగించారు.



సుందరయ్య నగర్‌లో నివాళి



తాడికొండలో



నిడమర్రులో



ఆత్మకూరులో



పెదకాకానిలో



మంగళగిరిలో



దుగ్గిరాలలో



పెదనందిపాడులో



తాడేపల్లిలో



ఉండవల్లిలో



మాట్లాడుతున్న కృష్ణయ్య

ప్రజాతంత్ర, లౌకికశక్తులను గెలిపించాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-తాడేపల్లి

రానున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాతంత్ర, లౌకికశక్తులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. శనివారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో జరిగిన పట్టణ విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. కృష్ణయ్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు ప్రజల మనుగడకు రాజ్యాంగానికి కీలకమైనవని చెప్పారు. రాష్ట్రంలో ఏ మాత్రం ఉనికి లేని బిజెపికి అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన కొమ్ముకాస్తున్నాయని విమర్శించారు. వీరిని ఓడించాలని పిలుపునిచ్చారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను మోడీ దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఢిల్లీ సిఎం క్రేజీవాల్ అరెస్టు అందులో భాగమేనన్నారు. దేశంలో రాజ్యాంగ బద్ధంగా ఎన్నికలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు, వేముల దుర్గారావు పాల్గొన్నారు.



పలువురు మహిళలకు ఉమెన్ ఆఫ్ ద ఇయర్ అవార్డులు

ప్రజాశక్తి-గుంటూరు :దళితులు, ఆదివాసీలు విద్య, ఉద్యోగ, సామాజిక రంగాలలో అభివద్ధి సాధిస్తేనే సమాజంలో ఉన్నతమైన స్థాయిలో ఉంటామని రాష్ట్ర హార్టికల్చర్ అడిషనల్ డైరెక్టర్ కె.బాలాజీ నాయక్ అన్నారు. డాక్టర్ రంజన్‌బాబు, డాక్టర్ స్వర్ణలతాదేవి ఫౌండేషన్ 5వ వార్షికోత్సవ సందర్భంగా స్థానిక సంతోష్‌నగర్ కార్డ్స్ ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఉమెన్ ఆఫ్ ద ఇయర్ అవార్డుల సభకు బాలాజీ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ సామాజిక సేవే పరమావధిగా పనిచేస్తున్న డాక్టర్ రంజన్ బాబు, డాక్టర్ స్వర్ణలతాదేవి ఫౌండేషన్ సమాజంలో వివిధ రంగాలలో విశేష సేవలు చేసిన మహిళామూర్తులకు అవార్డులు అందించటం అభినందనీయం అన్నారు. స్వర్ణలతాదేవి మాట్లాడుతూ విద్య వైద్య సామాజిక రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి అవార్డులు అందిస్తున్నట్లు చెప్పారు. ఫౌండేషన్ ట్రెజరర్ ఎం. సత్యవాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సంధ్యకోల్, ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఫ్రాంక్ విశ్వనాథ్ ప్రసంగించారు. అనంతరం డాక్టర్ సంధ్య కోల్, డాక్టర్ షమసుల్తానా, డాక్టర్.వై.మేరీ, భారత్ జ్యోతి, డాక్టర్ ఎం.స్వర్ణ లత, డాక్టర్ పి.సుగుణదీనమేరీకపాబాయ్, ఆర్.జి.షీలాకు అవార్డులు అందజేశారు.

107 సర్జరీలతో మణిపాల్ రికార్డు

ప్రజాశక్తి-తాడేపల్లి :ఈ నెల 23వ తేదీ నాటికి తాడేపల్లిలోని మణిపాల్ ఆసుపత్రి 107 కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలను నిర్వహించి రికార్డు సృష్టించిందని ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ కంటిపూడి సుధాకర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేవలం రెండేళ్ల లోనే మణిపాల్ ఈ మైలురాయిని సాధించడం విశేషమన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన సర్జరీల్లో 60కిపైగా సర్జరీలు ఆరోగ్యశ్రీ కింద నిర్వహించినట్లు తెలిపారు. 107 సర్జరీలు హెడ్ అండ్ నెక్ సర్జరీ, కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ స్పెషలిస్ట్ డాక్టర్ వి.వి.కె.సందీప్ ఆధ్వర్యంలో జరిగినట్లు వివరించారు. పుట్టుకతో వినికిడి సమస్యను ఎదుర్కొంటున్న చిన్నారులకు కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ నిర్వహిస్తారని, ఇలా చేయడం ద్వారా చిన్నారులు మాట్లాడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు దేశ వ్యాప్తంగా కేవలం 50 వేలు మాత్రమే జరిగా యని, మణిపాల్‌లో గత రెండేళ్లలో 107 సర్జరీలు చేసి వంద శాతం సక్సెస్ సాధించినట్లు చెప్పారు. డాక్టర్ వి.వి.కె.సందీప్ మాట్లాడుతూ ఈఎన్టీ, పీడియాట్రిక్స్, ఆడియ లజీలో నిష్ణాతులైన నిపుణుల బృందం సహకారమే విజయానికి కారణమన్నారు.

ఏపీఆర్జేసీ, ఏపీఆర్డీసీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఏపీఆర్జేసీ, ఎసీఆర్డీసీలో కాలేజీల్లో 2024-25 సంవత్సరానికి సంబంధించి ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పల్నాడు జిల్లా కో-ఆర్డినేటర్, నాగార్జునసాగర్ ఏపీఆర్జేసీ ప్రిన్సిపల్ సరోజినీ శనివారం ఒ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యా సంస్థల్లో ఐదవ తరగతి, 6, 7, 8 తరగతుల్లో మిగిలి ఉన్న ఖాళీల్లో ప్రవేశానికీ దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. ఏపీఆర్జేసీ, డీసీ కాలేజీల్లో ప్రవేశానికి ఈనెల ఒకటవ తేదీ నుండి నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్ధులు ఈనెల 31వ వరకు ఆన్‌లైన్‌ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు అభ్యర్థులు హెచ్‌టీటీపి//ఏపీఆర్ఎస్.ఏపీసిఎఫ్.ఇన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

కోడ్ వర్తించని విగ్రహం!



ప్రజాశక్తి - నకరికల్లు

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా అద్దంకి -నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారి పక్కనగల శ్రీరాంపురం వద్ద వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ముసుగు వేయకపోవడం, వైసిపి జెండా కూడా ఎగరేసి ఉండడం విమర్శలకు తావిస్తోంది. అధికార యంత్రాంగం రాష్ట్ర రహదారిపై తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.



పలు గ్రామాల్లో పోలీసుల కవాతు

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని పాటిబండ్ల, పొడపాడు, మూసాపురం గ్రామాల్లో బిఎస్ఎఫ్ బలగాలు శనివారం కవాతు నిర్వహించాయి. ప్రతిఒక్కరూ శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా సహకరించాలని ఎస్ఐ వెంకట్రావు కోరారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



ఓటర్ల జాబితా పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఓటర్ల జాబితా పట్ల అప్రమత్తంగా ఉండాలని టిడిపి లీగల్ అడ్వైజర్ సరిపూడి నాగేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు ఎ.రమేష్ ఆ పార్టీ శ్రేణులకు సూచించారు. పెదకూరపాడులో క్లస్టర్, యూనిట్, గ్రామ పార్టీ అధ్యక్షులు సమావేశం శనివారం జరిగింది. కార్యక్రమంలో వి.అప్పారావు, అజీముల్లా, మస్తాన్ షరీఫ్ పాల్గొన్నారు.

నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు గ్రామ టిడిపి అధ్యక్షులుగా చెన్నుపాటి బుల్లిబాబును నియమించినట్లు మండల అధ్యక్షులు ఆర్తిమల్ల రమేష్ తెలిపారు. నియామక పత్రాన్ని శనివారం అందించారు. కార్యక్రమంలో నాయకులు గోపాలరావు, అప్పారావు, రఘు పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేసిన జెసి



ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జునసాగర్ అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్, మాచర్ల నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్యాంప్రసాద్ శనివారం తనిఖీ చేశారు. పలు వాహనాలను స్వయంగా పరిశీలించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ద్వారా రాకపోకలు కొనసాగించే వాహనాలను వీడియో నిఘాలో పారదర్శకంగా తనిఖీ చేసి, సీజ్‌లను ఈఎస్ఎంఎస్ పోర్టల్‌లో నివేదించాలని సిబ్బందిని ఆదేశించారు. వాహనాల రాకపోకలపై పటిష్టమైన నిఘా ఉంచాలన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఆయన వెంట రూరల్ సీఐ సురేష్, ఎస్సై కొండారెడ్డి, ఎఎస్ఐ రామకృష్ణారెడ్డి ఉన్నారు.

వైసిపి నాయకుల నుండి రక్షణ కోసం వినతి



ప్రజాశక్తి - మాచర్ల

దుర్గి మండలం జంగమేశ్వరపాడు వద్ద ఈ నెల 21న దాడికి గురైన పసుపులేటి ప్రసాదు శనివారం మాచర్ల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, పల్నాడు జిల్లా జెసి శ్యాంప్రసాద్‌ను కలిసి తనకు రక్షణ కల్పించాలని వినతిపత్రం అందజేశారు. దుర్గి మండలం, మించాలపాడులో తాను నివాసం ఉంటానని, ఈ నెల 21న వైసిపికి చెందిన మన్నేయ్య, అతని అనుచరులు తమపై దాడి చేశారని చెప్పారు. తాము ఎన్నికల ప్రచారం చేయకుండా ఉండేందుకు బెదిరించారని, దాడి చేశారని చెప్పారు. దాడి సందర్భంలో తనతోపాటు తన వాహనంలో శింగంశెట్టి మధు, పసుపులేటి హనుమంతురావు, దాసరి చెన్నయ్య ఉన్నారన్నారు. దగ్గరలోనే పోలీసు పికెట్‌లో ఉన్నా పోలీసులు రక్షించలేకపోయారని చెప్పారు. దాడి అంతా జరిగిన తరువాత వారు ఎస్ఐకి కబురు పెట్టటంతో వారొచ్చి తమను స్టేషన్‌కు తీసుకెళ్లారన్నారు. సిఐ చినమల్లయ్య, దుర్గి ఎస్ఐలు వైసిపి వారికి అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. వారిని బదిలీ చేయాలని కోరారు. ఎన్నికల అధికారులు కఠినంగా వ్యహరించకపోతే మాచర్ల నియోజకవర్గంలో మిగతా పార్టీల నాయకులకు రక్షణ ఉండదని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగే అవకాశం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

'ప్రతిపక్ష నాయకులను కేసుల్లో ఇరికిస్తున్న బిజెపి'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టును సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ ఖండించారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని సిపిఐ కార్యాలయంలో శనివారం విలేకర్లతో మాట్లాడారు. ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులను, ప్రతిపక్షాలు రాష్ట్ర ముఖ్యమంత్రులను, మంత్రులను, ఎమ్మెల్యేలను అవినీతి, అక్రమ కేసుల్లో కేంద్రంలోని బిజెపి ఇరికిస్తోందని విమర్శించారు. సిబిఐ, ఈడి లాంటి సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్షాలను బెదిరిస్తోందన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద కేజ్రీవాల్‌ను ఎన్నికల్లో ఓడించలేక రానున్న ఎన్నికల్లో ఆయన ప్రత్యక్షంగా ఉంటే ఓడిపోతామనే భయంతో బిజెపి అరెస్టు చేయించిందని అన్నారు. ప్రతిపక్షాల ఉనికి లేకుండా చేసి రాజ్యాధికారాన్ని బిజెపి చేపట్టాలని చూస్తోందని, రాజ్యాంగ వ్యవస్థలను తన కబంద హస్తాలలో బంధించి తన కనుసన్నల్లో మెలిగేలా చేసుకుంటోందని విమర్శించారు. 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి ముఖ్యమంత్రులు, ఎంపీలు ప్రత్యక్షంగా బహిరంగ సభల్లో మాట్లాడుతున్నారని, ఆ పార్టీని రానున్న ఎన్నికలలో ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కె.రాంబాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ మత కలహాలతో దేశాన్ని బిజెపి విచ్ఛిన్నం చేస్తోందన్నారు. రైతులు, కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు తెస్తోందని, వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయబూనుకుందని అన్నారు. ఇదిలా ఉండగా భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సభలో చిత్రపటానికి మారుతివరప్రసాద్ పూలమాలలేసి నివాళులర్పించారు. భగత్‌సింగ్ జయంతి, వర్ధంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని కోరారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ ఆశయాలను నేటి యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలను భావితరాలకు తెలియకుండా మతోన్మాద శక్తుల ఆలోచన విధానాలను నేటి తరంపై రుద్దడానికి నూతన విద్యా విధానాన్ని తెచ్చిందని మండిపడ్డారు. కార్యక్రమాల్లో సిపిఐ పట్టణ కార్యదర్శి వి.వెంకట్, నాయకులు షేక్ సుభాని, యు.రంగయ్య, డి.వరహాలు, చిన్నసైదా, జి.హర్ష పాల్గొన్నారు.




భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



1వ వార్డులో ఎమ్మెల్యే ప్రచారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : అభివృద్ధి, సంక్షేమం వైసిపి రెండు కళ్లు అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని 1వ వార్డులో శనివారం అయ్యప్ప గుడి వద్ద నుంచి ఎన్నికల ప్రచారాన్ని స్థానిక పార్టీ నాయకులతో కలిసి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందజేసిందన్నారు. సంక్షేమ పథకాలలో అమలులో ఏమైనా లోపాలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని చెప్పారు. పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైసిపి పాలన సాగుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి మరోసారి పట్టం కట్టాలని కోరారు.



మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : మాచర్ల నియోజకవర్గ పరిధిలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం పరామర్శించారు. పట్టణంలోని 28వ వార్డుకు చెందిన ఎండపల్లి జానీబాషా, రాయవరానికి చెందిన దొండపాటి నాసర్‌రెడ్డి, వెల్దుర్తి మండలం గంగిరెడ్డిపల్లెకు చెందిన సచివాలయ కన్వీనర్ నాగరాజు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట జెడ్‌పిటిసి మల్లుస్వామి, పలువురు వైసిపి నాయకులున్నారు.

పత్రికల్లో ప్రతికూల వార్తలపై తక్షణం స్పందించండి

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై అధికారులతో పల్నాడు కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా దినపత్రికల్లో వస్తున్న ప్రతికూల వార్తలపై తక్షణమే స్పందించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో శనివారం ఎన్నికల నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మండల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సి -విజిల్ యాప్ పని తీరును పరిశీలించారు. సి విజిల్ యాప్‌లో వస్తున్న సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. సి విజిల్ యాప్ వినియోగంలో జిల్లాలో మంచి పనితీరు కనబరిచిందని అభినందించారు. సువిధ ఎన్‌కోర్ యాప్‌లు గురించి అవగాహన కల్పించారు. పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల ఫార్మ్‌ల క్లైములను సకాలంలో పరిష్కరించాలన్నారు. ఈనెల 26 లోపల సంబంధిత ఫారాలను పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్న ప్రదేశాల్లో అవసరమైన ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీ ములకు జిపిఎస్ అనుసంధానించామని, చెక్‌పోస్ట్‌ల వద్ద సీసీ కెమెరాలు అనుసంధానం చేశామని చెప్పారు. రిటర్నింగ్ అధికారులు రోజువారీ నివేదికలు పంపాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా రెవిన్యూ అధికారి కె.వినాయకం పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
ఆదివారం 24 మార్చి 2024

జిజిహెచ్‌లో టిబి నివారణ అవగాహన సదస్సు


తెనాలి జిజిహెచ్‌లో మాట్లాడుతున్న డాక్టర్ పవని ప్రియాంక

ప్రజాశక్తి - తెనాలి
వరల్డ్ టిబి డే సందర్భంగా స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ప్రియదర్శని ఫార్మసీ కళాశాల సహకారంతో టీబీ నివారణపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. టిబి అవగాహనపై ఆర్ఎంవో డాక్టర్ మల్లికార్జునరావు కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హ్యాపీ హాస్పిటల్ అధినేత డాక్టర్ పవని ప్రియాంక మాట్లాడుతూ టిబి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. డాక్టర్ వినీల్ మాట్లాడుతూ టిబి ప్రాణాంతకం కాదని, మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెనాలి శాఖ చైర్ పర్సన్ ముమ్మనేని భానుమతి, ప్రియదర్శిని కళాశాల అధ్యాపకులు లావణ్య మాట్లాడుతూ గర్భిణులకు టిబి సోకకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వార్డులో పేషంట్స్ కు బ్రెడ్స్ పంపిణి చేశారు. కార్యక్రమంలో ప్రియదర్శిని కాలేజీ ఫార్మసీ విద్యార్థులు, రెడ్ క్రాస్ కోశాధికారి నాళ్లం శ్రీమన్నారాయణ మూర్తి పాల్గొన్నారు.

ప్రజాశక్తి పొన్నూరు రూరల్ :క్షయ వ్యాధిని పూర్తిగా మందులతో నయం చేయవచ్చని పొన్నూరు క్షయ విభాగం వైద్యాధికారి డాక్టర్ జి అబ్రహం లింకన్ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవమును పురస్కరించుకుని శుక్రవారం డాక్టర్ అబ్రహం లింకన్ విలేకరులతో మాట్లాడుతూ క్షయ వ్యాధిని పూర్తిగా నయం చేయాలంటే ప్రజలలో అవగాహన కల్పించి క్షయ వ్యాధిని అరికట్టవచ్చని తెలిపారు. ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు పొన్నూరు క్షయ నివారణ యూనిట్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, కరపత్రాల పంపిణీ ద్వారా అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. పొన్నూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో 24వ తేదీన ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.

టిడ్కో అపార్ట్‌మెంట్ వాసుల సమస్యలు పరిష్కరిస్తాం

పొన్నూరు టిడిపి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర

ప్రజాశక్తి పొన్నూరు రూరల్
పొన్నూరు పురపాలక సంఘ పరిధిలోని నిడుబ్రోలు ఎన్టీఆర్ నగర్‌లో టిడ్కో అపార్ట్మెంట్స్ దగ్గర టిడిపి పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థి, సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ కార్నర్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ కు మహిళలు హారతులు ఇచ్చి ఆశీర్వదించారు . వారం రోజులుగా మంచినీరు రావడం లేదని, ప్రక్కన చేలలో మురుగు నీరు తెచ్చుకొని వాడుతున్నామని మంచినీటి డబ్బా రోజుకి రూ.110 పెట్టి కొనుక్కుంటు న్నామని, వీధిలైట్లు లేకపోవడం వల్ల రాత్రిపూట ఆడపిల్లలు రావాలంటే భయపడుతు న్నారని, రాత్రిపూట కాలనీకి వచ్చే మధ్య దారిలో రాత్రిపూట మద్యం తాగుతూ వచ్చే పోయే వారిని భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని అపార్మె ంట్ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతు మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి మంచినీటి సమస్యను పరిష్కరి స్తామని, లైట్లు ఏర్పాటు చేస్తామని, మిగిలిన అన్ని సమస్యలను కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి ముసుగు తొలగించాలి

ప్రజాశక్తి-గుంటూరు
ఎన్నికల కోడ్‌లో భాగంగా కొత్తపేటలోని స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజి సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి వేసిన ముసుగు తొలగించాలని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. కనీసం తాము ముసుగు వేస్తున్న విగ్రహాలు ఎవరివి అని చూడకుండా, అన్ని విగ్రహాల మాదిరిగానే సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి కూడా ముసుగు వేసి తమ పని పూర్తి అయినట్లు భావించారని విమర్శించారు. అధికారుల నిర్లక్ష్య ధోరణికి ఇది నిదర్శనం అన్నారు. తక్షణమే ముసుగు తొలగించాలని కోరారు.

31న ఏసీ కాలేజీలో మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి
గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు ఆపరేషన్లు, వివిధ రకాల చికిత్సల కొరకు, తలసేమియా మరియు క్యాన్సర్ బాధితులకు 70 నుండి 80 యూనిట్ల వరకు రక్తం అవసరమౌ తుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మానవత రక్తదాత సంస్థ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ సందర్భంగా ఈనెల 31న ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీలో మెగా రక్తదాన శిబిరం కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ అవసరాలను గుర్తించిన మానవత సంస్థ కో-కన్వీనర్ సలీం మాలిక్ ఈనెల 31వ తేదీన ఈస్టర్ పండుగ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి పేద రోగులకు ఉచితంగా రక్తాన్ని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం గొప్ప అభినంద నీయమని ఆయన తెలిపారు. ఈ రక్తదాన శిబిరంకు వేలాదిగా తరలివచ్చి రక్తదానం చేయవలసిందిగా గుంటూరు నగర యువతకు, జిజిహెచ్ స్టాప్, కళాశాల విద్యార్థులకు పిలుపు నిచ్చారు. జిల్లా వైద్య,ఆరోగ్య శాఖధికారి డాక్టర్ కె. విజయలక్ష్మి ప్రసంగిస్తూ అన్ని దానాల్లో కల్లా రక్తదానం చాలా గొప్పదని రక్తం ప్రాముఖ్య తను యువత అందరికీ తెలియజేసేలా కాలేజీల్లో, యూనివర్సిటీలలో క్యాంపెయిన్స్ నిర్వహిస్తు, పేదరోగులకు ఉచితంగా రక్తాన్ని అందిస్తున్న మానవత సంస్థ విశేష కషిని కొనియాడారు. మానవతా సంస్థ కో-కన్వీనర్ సలీం మాలిక్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన రక్తం తీవ్రమైన సమస్య, సులువైన పరిష్కారం తరచూ స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులలో అన్నివేళల అందుబాటులో ఉండే విధంగా చేయాలన్నారు. రక్తదానం సులువైనది, విలువైనది మరువలేనిదన్నారు. ప్రతి పండుగ సందర్భంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసే వరవడి, పరంపరాలను కొనసాగించడానికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.


రక్తదాన శిబిరం ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్ తదితరులు

నిబంధనలు అతిక్రమించిన అభ్యర్థులు

పెమ్మసాని, లోకేష్‌పై ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు

ప్రజాశక్తి - మంగళగిరి
నిబంధనలకు విరుద్ధంగా సమావేశం నిర్వహించారని మంగళగిరిలో టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పెమ్మసాని చంద్రశేఖర్, నారా లోకేష్ పై ఎన్నికల అధికారికి ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరామాట్లాడుతు శు క్రవారం ముస్లింలకు సంబంధించిన పాత బస్టాండ్ సమీపంలో ఉన్న 'అంజుమన్ - యి - హిమాయతుల్ - ఇస్లాం' కార్యాలయంలో రాజకీయ పార్టీలకు చెందిన వారు సమావేశం ఏర్పాటు చేయటాన్ని ఖండించారు. ఈ మేరకు శనివారం మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. 'అంజుమన్ - యి - హిమాయతుల్ - ఇస్లాం' కార్యాలయానికి నారా లోకేష్, గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారని, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నిబంధనల సర్కులర్ ఈ నెల 19వ తేదీన విడుదల చేయడం జరిగింది అన్నారు. ఆ సర్కులర్ ప్రకారం సమావేశం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని విన్నవించారు. ఏ మతానికి సంబంధించిన కార్యలయంలో ఎన్నికల ప్రచారం చేయకుడదనే నిబంధనలు ఉన్నప్పటికీ టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు స్థానిక అంజూమాన్ లో పాల్గొనటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సత్వరమే విచారణ చేయాలని ఆర్ ఓ రాజకూమారిని కోరారు. దీనిపై పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపినట్టు నాగుల్ మీరా తెలియజేశారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి కూడా పంపినట్లుగా ఆయన తెలిపారు.


మంగళగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న షేక్ నాగుల్ మీరా

'చేనేతలకు అన్యాయం చేసిన టిడిపిని ఓడించండి'

ప్రజాశక్తి - మంగళగిరి
రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి చేనేతలకు ఎక్కడా సీటు కేటాయించలేదని రానున్న ఎన్నికల్లో టిడిపిని ఓడించడానికి చేనేతలు కృషి చేయాలని జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ నారాయణ శనివారం మంగళగిరి ప్రెస్ క్లబ్ జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేత జనాభా 40 లక్షలు ఉన్నారని, రాష్ట్రంలో 12 అసెంబ్లీ స్థానాల్లో అత్యధిక ఓట్లు కలిగి ఉన్నారని తెలిపారు. అయినప్పటికీ టిడిపి ఇప్పటివరకు ప్రకటించిన అసెంబ్లీ సీట్లలో ఒక్క సీటు కూడా చేనేత కులాలకు కేటాయించలేదని విమర్శిం చారు. ఇదేవిధంగా టిడిపి ప్రవర్తిస్తే రానున్న ఎన్నికల్లో టిడిపి ఘోర పరాజయానికి పని చేస్తామని తెలిపారు. ఇప్పటికైనా టిడిపి అధినాయకత్వం ఆలో చించి చేనేత సామాజిక తరగతికి తగు న్యాయం చేసే విధంగా అసెంబ్లీ సీట్లు రెండు లేదా మూడు కేటాయించా లని డిమాండ్ చేశారు. మంగళగిరి చేనేత నాయకులకు చీరాల అసెంబ్లీ సీటు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా అన్యాయం చేశారని తెలిపారు. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో వైసిపి ఇప్పటికే మురుగుడు లావణ్యను అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. చేనేత కులాల వారందరూ లావణ్య గెలుపుకు కృషఙ చేస్తామని తెలిపారు. లోకేష్‌ను ఘోరంగా ఓడించడానికి ప్రయత్ని స్తామని హెచ్చరించారు. ప్రముఖ న్యాయవాది కే శ్రీనివాస రావు మాట్లాడుతూ 12 అసెంబ్లీ స్థానాల్లో చేనేత కులాల జనాభా ఉన్నారని వారికి న్యాయం చేయాలని అన్నారు. చీరాల అసెంబ్లీ సీట్లు వైఎస్ఆర్సిపి కరణం బలరాంకు ఇవ్వడం జరిగిందని అది కూడా పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. మంగళగిరిలో చేనేత సామాజిక తరగతికి చెందిన మురుగుడు లావణ్య గెలుపునకు చేనేతలందరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మునగాల గిరిధర్, న్యాయవాది ఎం మురళి, జి బాబు, గోలి శివయ్య పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడు తున్న చేనేత ఐక్యవేదిక నాయకులు

కేజ్రీవాల్ అరెస్టుకు సిపిఐ ఖండన

ప్రజాశక్తి - మంగళగిరి
ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అక్రమ అరెస్టును సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. శనివారం మంగళగిరిలోని సిపిఐ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలకు, అవినీతికి వ్యతిరేకంగా పోరాడి రెండు పర్యాయములు ఢిల్లీ ముఖ్యమంత్రి అయిన కేజ్రీవాల్ ను అప్రజాస్వామికంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈడి చేత అరెస్టు చేయించటం దుర్మార్గమైన చర్యని అని అభివర్ణించారు. అంబానీ ,ఆదానీలకు ప్రభుత్వ రంగ సంస్థలు, అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి వేలకోట్లు దోశ పెట్టిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. దేశ చరిత్రలో ఎన్నికల బాండ్ల రూపంలో 6000 వేల కోట్ల రూపాయలు విరాళ రూపంలో తీసుకున్న దేశంలోనే అతి పెద్ద స్కాముకు బిజెపి పాల్పడిందని నాగేశ్వరావు విమర్శించారు. మతతత్వ బిజెపి హిందువులను రెచ్చగొడుతూ, బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ వ్యవస్థను నిర్వీరం చేస్తూ రాముడు పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతూ ప్రజల్ని మోసం చేస్తున్న బిజెపి దాని మిత్రపక్షాల పార్టీలను ఓడించాలని ముప్పాళ్ళ నాగేశ్వరావు పిలుపునిచ్చారు. ఇండియా కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని నాగేశ్వరావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిన్న తిరపతయ్య, జె జానుబాబు, జంగాల చైతన్య పాల్గొన్నారు.

కవితల పోటీ విజేత ఆళ్ల



ప్రజాశక్తి తెనాలి
అంతర్జాతీయ కవుల కవితా దినోత్సవాన్ని పురస్కరించు కుని బిసురా కవుల వనం సాహితీ సంస్థ అంతర్జాలం వేదికగా ఈనెల 21 న నిర్వహించిన తెలుగు వచన కవితల పోటీలలో పట్టణానికి చెందిన కవి, రచయిత ఆళ్ల నాగేశ్వరరావు విజేతగా నిలిచారు. పోటీలో 'అక్షరార్చకులు' శీర్షికన కవిత రచించి, పఠించిన ఆళ్ళ నాగేశ్వరరావు ను విజేతగా ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కవి రత్న బి. సునీల్ రాజు ప్రకటించారని ఆయన తెలిపారు. ఆన్లైన్ ద్వారా పంపిన జ్ఞాపికను జ్ఞాపికను ఆళ్ళ అందుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావును పట్టణానికి చెందిన పలువురు సాహితీ ప్రియులు అభినందించారు.



తాగునీటి చెరువుల పరిశీలన

ప్రజాశక్తి చేబ్రోలు
గ్రామాల్లో రక్షిత మంచినీరు సరఫరాలో భాగంగా శనివారం నారాకోడూరు, చేబ్రోలు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంటులను ఆర్ డబ్ల్యు ఎస్ తెనాలి డి ఈ ఈ మహమ్మద్ అబ్దుల్ మతిన్ పరిశీలించారు. వాటర్ ప్లాంట్లలలో నీటి పరీక్ష లేబరేటరీని తనిఖీ చేశారు. రాబోయేది వేసవికాలం కాబట్టి నీటిని వృధా చేయకుండా పొదుపుగా నీటిని వినియోగించే విధముగా కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఎఇ శ్రీనివాసరావు మాట్లాడుతు నీటి నాణ్యత విషయములో ఖచ్చితమైన ప్రమాణాలు పాటించాలని సూచించారు. మండలంలో రక్షిత మంచినీటి సరఫరాకు నీటి వనరుల ఇబ్బంది లేదని, సరిపడా నీరు నిల్వలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎస్.బి.ఎం మండల కోఆర్డినేటర్ జి ప్రసాద్ రావు, పంచాయతీ కార్యదర్శులు ఎం శ్రీనివాసరావు,వై. సీతారామయ్య ఇంజి నీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి, పెదనందిపాడు : మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీలౌక్య హెల్త్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 25న సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని డాక్టర్ చెన్నుపాటి రాధిక, ముత్తవరపు రాజ్యలక్ష్మి శనివారం తెలిపారు. పెదనందిపాడు, కాకుమాను, పర్చూరు మండల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు కోరారు.

ఇవిఎం గోడౌన్లు తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు



రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలలో భాగంగా శనివారం ఉదయం గుంటూరు ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని ఇవియంలు భద్రపరిచిన గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఇవియంల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఫిరంగిపురం మండలం, రేపూడి వ్యవసాయ మార్కెట్ గిడ్డంగుల వద్ద ఉంచిన వీవీప్యాట్లలను పరిశీలించారు. ఈ పరిశీలనలో డిఆర్ఓ పెద్ది రోజా , గుంటూరు ఆర్డీవో శ్రీఖర్, ఇవియంల నోడల్ అధికారి వేణుగోపాల్, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ కె.రవీంద్రా రెడ్డి , టిడిపి పార్టీ నుండి ఎన్.ఓంకార్, బిఎస్పి పార్టీ నుండి సిహెచ్ వాసు, వైసిపి నుండి ఎ.జోసెఫ్ కుమార్, కాంగ్రెస్ నుండి బి.సునీల్, ఫిరంగిపురం తహశీల్దార్ జి.రాఘవేంద్రరావు, సిపిఎం నుండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ వృత్తిపై హిందూ కాలేజీలో సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న రామచంద్రశెట్టి

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో శనివారం ఫార్మసీ వత్తి పరిణామం, ప్రస్తుత స్థితిపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫార్మసీ కౌన్సిల్ సభ్యులు, బెంగళూరు, రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.రామచంద్రశెట్టి మాట్లాడుతూ ఫార్మసీ నిపుణులకు మంచి భవష్యత్తు ఉందన్నారు. బల్క్‌డ్రగ్స్, వాక్సిన్‌లు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషిన్‌లెర్నింగ్, పరిశోధనలలో వచ్చిన నూతన పరిణామాలు గురించి వివరించారు.కళాశాల హానరరీ చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకష్ణమూర్తి మాట్లాడుతూ ఫార్మసీ కళాశాలలు యూనివర్సిటీలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవాలని చెప్పారు. అనంతరం రామచంద్రశెట్టిన కళాశాల యాజమాన్యం సత్కరించింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ జూపూడి రంగరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మకాలజీ హెచ్.ఒ.డి డాక్టర్ దేసు బ్రహ్మశ్రీనివాసరావు పాల్గొన్నారు.

గోపిచంద్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-గుంటూరు



గోపీచంద్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న డాక్టర్ విద్యాసాగర్ తదితరులు

ఆధునిక టెక్నాలజీ సహాయంతో రోగికి మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఇంజినీరింగ్ విద్యార్థుల నూతన ఆవిష్కరణలు ముఖ్య పాత్ర పోషిస్తాయని ప్రముఖ ఈఎన్‌టి విభాగం సీనియర్ శస్త్ర వైద్య నిపుణులు డాక్టర్ విద్యాసాగర్ రామకృష్ణన్ పేర్కొన్నారు. ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కాలేజిలో శనివారం నిర్వహించిన ప్రొఫెసర్ కె.గోపీచంద్ ఎండోమెంట్ లెక్చర్-2024 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 'బయోమెడికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ అడ్వాన్సు మెంట్స్ ఫర్ ఈక్విటల్ యాసెస్ టూ ఈ యెన్ టి కేర్' అనే అంశంపై ప్రసంగించారు. ఆధునిక వైద్య పరికరాలు వాటి పనితీరు, టెక్నాలజీ ఆధారంగా రోగ నిర్ధారణ ప్రక్రియను, అతి సూక్ష్మ పరికరాల సహాయంతో శరీర అంతర్భాగాలలో జరిపే వైద్యసేవల గూరించి వీడియో ప్రెజంటేషన్ ద్వారా వివరించారు. వైద్య యంత్రాల సహాయంతో రోగి స్థితిని పరిశీలించి, స్పష్టమైన డేటా అందించడమే కాకుండా రోబోటిక్ సర్జరీ స్థాయికి చేరుకోవడం శుభపరిణామమని, అందుకు ఇంజినీర్ల సమిష్టి కృషే కారణమన్నారు. జిజిహెచ్ ఈఎన్‌టి సర్జన్ పి.తేజస్విని మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణల దిశగా వినూత్న ఆలోచనలు చేసి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలకాలని పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి కళాశాల పూర్వపు ప్రిన్సిపాల్ గోపీచంద్ అందించిన సేవలు చిరస్మరణీయమని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. డాక్టర్ గోపీచంద్ అండ్ అక్కమ్మ మెడికల్ సొసైటీ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందించడం అభినందనీయమని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కళాశాల ట్రెజరర్ డాక్టర్ కె.కష్ణప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ , డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి. శ్రీనివాస రావు, ఈఈఈ విభాగాధిపతి చంద్రశేఖర్, డాక్టర్ కె.స్వర్ణశ్రీ , ట్రస్ట్ నిర్వాహకులు పద్మజ, సుధాకర్ పాల్గొన్నారు.

వర్సిటీలో బర్డ్ ఫొటోగ్రఫీ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫోటోగ్రఫీ విభాగం ఆధ్వర్యంలో పక్షుల ఫోటోగ్రఫీ పై శనివారం ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. 84 ఏళ్ల డాక్టర్ శ్రీనివాసరావు, 82 ఏళ్ళ డాక్టర్ సీత కంభంపాటిలు ఫోటోగ్రఫీలో ముఖ్యంగా పక్షుల ఫోటోలు తీయటంలో నిష్ణాతులు. వీరు ప్రతిరోజు 15 నుంచి 20 కిలోమీటర్లు ట్రెక్కింగ్ చేస్తూ హిమాలయాల్లోని ఉత్తరకాండ్, మేఘాలయ వంటి ప్రాంతాల్లో వివిధ రకాలైన పక్షులను ఫోటోలు తీస్తూ ఉంటారు. ఆ ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ, డీన్ డాక్టర్ జి. అనిత వర్సిటీలో ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లను రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ పక్షులను ఫోటోలు తీయడంలో కావలసిన జాగ్రత్తలను వివరించారు. భారత దేశానికి పక్షులు ఎందుకు వలస వస్తాయో వివరించారు. పక్షులను ఫోటో తీయటం లో మెలకువలు అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో విభాగం అతిథి ఆధ్యాపకులు టి. శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



సవాలుగా శాంతిభద్రతల పరిరక్షణ

ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో తరచూ శాంతి భద్రతల సమస్య తలెత్తుతోంది. అన్ని నియోజక వర్గాల లో ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యం లో టిడిపి, వైసిపి ఢీ అంటే ఢీ అంటున్నాయి. గతేడాది కాలం లో మాచర్ల, గురజాల, నరసరావు పేట, వినుకొండ, సత్తెనపల్లి తదితర నియోజక వర్గాల లో తరచూ ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. గత ఏడాది కాలంలో మాచర్ల, వెల్దుర్తి మండలాల్లో టిడిపి, వైసిపి మధ్య పెద్ద ఎత్తున ఘర్షణలు చెలరేగాయి. 2022 డిసెంబర్ 16న మాచర్ల పట్టణం లో జరిగిన ఘర్షణ ల తరువాత దాదాపు మూడు నెలల పాటు మాచర్ల పట్టణంలో 144 సెక్షన్ అమలు చేశారు. మాచర్ల, గురజాల, నరసరావుపేట వినుకొండ, పెదకూరపాడు నియోజకవర్గాల్లో తరచూ ఘర్షణలు చోటు చేసుకుంటున్నా పోలీసులు ముందస్తుగా నిరోధించడంలో విఫలం అవుతున్నారు. తాజా గా ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తరువాత మాచర్ల ప్రాంతంలో వాహనం దగ్ధం చేసిన ఘటన పై రెండు రోజుల క్రితం ఎన్నికల కమిషన్ సీరియస్ అయింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఎం.కే. మీనా ఎదుట పల్నాడు ఎస్.పి. రవిశంకర్ రెడ్డి స్వయంగా హాజరు అయ్యి వివరణ ఇచ్చారు. రెండు రోజుల క్రితం గుంటూరులో నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో టిడిపి, వైసిపి కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణకి ఇరు వర్గాలపై కేసులు నమోదయ్యాయి. తాజాగా మారిన రాజకీయ పరిస్థితులలో ఇరు పార్టీలు సై అంటే సై అంటున్నాయి. దీంతో శాంతి భద్రతలను కాపాడటం పోలీస్‌లకు కత్తి మీద సాములా మారింది. అధికార పార్టీ నేతల వత్తిడి తట్టుకోలేక, ప్రతిపక్ష పార్టీల దూకుడును ఆపలేక పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. గత ఏడాది కాలంలో పలనాడు ప్రాంతంలో రాజకీయ వైషమ్యాలు, ఫ్యాక్షన్ తరహా దాడులు పెరుగుతున్నాయి. అయితే పోలీసులు పలు సంఘటనలో జరిగిన ఘర్షణలు, హత్యలు అన్ని వ్యక్తిగత కారణాలుగా చెబుతూ వచ్చారు. తాజా గా ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయిన తరు వాత కూడా ఘర్షణలు జరగడం ను అధికా రులు తేలిగ్గా తీసుకుంటే ఇబ్బందులు తప్పవని ఉన్నతాధికారులు అభిప్రాయ పడుతున్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైసీపీతో డి అంటే

వీక్షణం

ఢీ అనే స్థాయికి చేరుకుంటున్నాయి. ఎన్నికలకు పోలింగ్‌కి 50 రోజుల సమయం ఉంది. పోలింగ్ ముందు ఘర్షణ ల విషయం లో అధికారులు నిరంతరం అప్రమత్తతగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకూ అధికార పార్టీ నాయకులు నిభందనలు అతిక్ర మించి నా ఫిర్యాదులు వస్తే తప్ప యంత్రాంగం ఏమీ చేయలేని స్థితిలో ఉంటోంది. వాలెంటీర్ లని ఎన్నికల విధుల్లో భాగం చేయవద్దని ఎన్నికల కమిషన్ చెప్పినా వైసిపి నేతలు ఎవ్వరూ ఖాతరు చేయడం లేదు.

ఇప్పటి వరకూ జిల్లాలో 100 మంది వాలెంటర్ లని అధికారులు తొలగించారు. కానీ అధికారులు స్వయంగా తమ నిఘాతో తీసుకున్న చర్యలు చాలా తక్కువనే చెప్పాలి. ఇప్పటికే పలువురు అధికారుల పై టిడిపి నాయకులు ఎన్నికల కమిషన్‌కి ఫిర్యాదు చేశారు. కొంత మంది ఉన్నతాధికారులను ఎన్నికల విధుల నుంచి తప్పించడానికి ప్రతి అవకాశాన్ని వినియోగించు కోవడానికి టిడిపి నాయకులు వ్యూహ రచన చేస్తున్నాయి.

(ఎ.వి. డి. శర్మ)

పకడ్బందీగా సమ్మర్ యాక్షన్‌ప్లాన్

ప్రజాశక్తి-గుంటూరు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వేసవి కాలంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా సక్రమంగా సరఫరా జరిగేలా సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డికి తెలిపారు. శనివారం విజయవాడలోని సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి జవహం రెడ్డి తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పనులపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుండి సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మంచినీటి పథకాల ద్వారా తాగునీరు సక్రమంగా సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాగార్జున సాగర్ కుడికాల్వ, కృష్ణ పశ్చిమ డెల్టా కెనాల్స్‌కి నీరు విడుదల చేసిన వెంటనే గ్రామీణ ప్రాంతాల్లోని 144 సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను నింపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో నీటి ఇబ్బంది ఉన్న 34 గ్రామాల్లో ట్యాంకుల ద్వారా సరఫరా చేయటానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థతో పాటు పొన్నూరు, తెనాలి మున్సిపాల్టీలలో మంచినీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలుకు చర్యలు తీసుకుంటున్నామని, శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పథకం పనులకు నిర్దేశించిన విధంగా పనుల నిర్వహణ, వేతనాలు, పనిదినాలు కల్పించేందుకు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ జవహర్‌రెడ్డికి వివరించారు. సమావేశంలో ఆర్‌డబ్లుఎస్ ఎస్ఈ సురేష్, సిపిఓ శేషశ్రీ, డ్వామా పీడీ ఉమాదేవి, జిఎంసి ఎస్ఈ శ్యాంసుందర్, యంటీయంసీ కమీషనర్ నిర్మల్ కుమార్ పాల్గొన్నారు.



తులసీ సీడ్స్ అధినేత తులసీ రామచంద్ర ప్రభుకు విశిష్ట పురస్కారం అందజేస్తున్న విసి తదితరులు

తులసీ రామచంద్ర ప్రభుకు వర్సిటీ విశిష్ట ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పారిశ్రామికవేత్త తులసి రామచంద్ర ప్రభుకు శనివారం విశిష్ట ప్రతిభ పురస్కార్‌ను ప్రధానం చేసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పురస్కార గ్రహీత తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ ప్రతిభా పురస్కారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి ప్రోత్సాహకాలు తనను ఎక్కువ సేవా కార్యక్రమాలు చేసేందుకు ప్రోత్సహించేవిగా ఉంటాయన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యాన్ని కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లారని కితాబిచ్చారు. విశ్వవిద్యాలయం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇన్నోవేషన్ హబ్‌కు తులసి సంస్థల నుంచి రూ.రెండు కోట్లు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. నూతన ఆవిష్కరణలు తనకు ఎంతో ఇష్టమని అందువల్లనే ఆర్థిక సహకారం అందిస్తానని పేర్కొన్నారు. తనకు కులం, మతం, మన అనే భేదాభిప్రాయాలు లేవన్నారు. దేశంలో ఉన్న 144 కోట్ల మంది మనవారు అని సంబోధించారు. చిన్నతనం నుంచి ఎంతో కష్టపడి ఈ స్థాయికి చేరుకున్నానని 16 రూపాయలు పరీక్ష ఫీజు చెల్లించటానికి లేని సమయంలో సమాజం నాకు తోడ్పాటు అందించిందన్నారు. తాను ఎదిగిన తర్వాత సమాజానికి తిరిగి ఇచ్చేందుకు నిర్ణయించుకున్నానని అందులో భాగంగా ఇప్పటివరకు 22 కోట్ల రూపాయలు ఉపకార వేతనాల కింద ఖర్చు చేశానని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ సమాజాభివద్ధికి రుణపడి ఉండాలన్నారు. దేశం కోసం ఎందాకైనా పోరాడే వారిగా నేటి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వీసి ఆచార్య పి. రాజశేఖర్ మాట్లాడుతూ చాలా వరకు పారిశ్రామికవేత్తలు వ్యాపార ధోరణిని అవలంబిస్తుంటారని కానీ తులసీ రామచంద్ర ప్రభు మాత్రం సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించటం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి మహోన్నతమైన వ్యక్తిత్వం గల వారిని విశ్వవిద్యాలయం విశిష్ట ప్రతిభ పురస్కారంతో సత్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి. సిద్దయ్య, రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ, ప్రిన్సిపాల్ ఆచార్య పి. సిద్దయ్య, ఆచార్య శ్రీనివాసరెడ్డి, ఆచార్య గంగాధర్ రావు, ఆచార్య ప్రమీలరాణి అధికారులు పాల్గొన్నారు.

సెలువు రోజుల్లోనూ జిఎంసి క్యాష్ కౌంటర్లు

ప్రజాశక్తి-గుంటూరు

సెలవురోజులు అయినప్పటికీ ఆది, సోమవారాల్లో పన్ను చెల్లింపుదారులకు వీలుగా జిఎంసి క్యాష్ కౌంటర్లు పనిచేస్తాయని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డీ లేకుండా పన్ను చెల్లించటానికి మార్చి నెలాఖరుతో గడువు ముగుస్తుందని చెప్పారు. ఏప్రిల్ 1 నుండి పన్ను బకాయిలపై వడ్డీ కూడా కలవటంతోపాటు, పన్ను చెల్లించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.

కవితల పోటీలకు రచనలు ఆహ్వానం

ప్రజాశక్తి-గుంటూరు

అభ్యుదయ రచయితల సంఘం, విశాలాంధ్ర దినపత్రిక సంయుక్తంగా కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు అరసం ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల తరుణం అయినందున 'నేటి ఎన్నికల తీరు తెన్నులు' అనే అంశంపై కవితలను 50 లైన్లకు మించకుండా పంపాలన్నారు. ఎంపికైన కవితలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల కింద రూ.3వేలు, రూ.2వేలు, రూ.1 వెయ్యి, ప్రోత్సాహక బహుమతిగా రూ.500లు ఉంటుందన్నారు. ఒకరు ఒక కవిత మాత్రమే పంపాలని, రాసిన కవితలను 401, శ్రావణి రెసిడెన్సీ, 6/3 ఎస్‌విఎన్ కాలనీ, గుంటూరు-522006 అడ్రస్‌కు ఏప్రిల్ 20వ తేదీ లోగా పంపించాలని కోరారు. ఇతర వివరా లకు 9291530714 నంబరులో సంప్రదించాలన్నారు.